


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 07-12-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 75 పేజీలు : 8 వెల : 1 రూపాయి

పర్యావరణ హిత రాష్ట్రంగా

# ఏపీని తీర్చిదిద్దుతా



- సౌర విద్యుత్ కార్లతో ప్రయోగం
- అందుబాటులోకి ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు
- ఒకసారి ఛార్జింగ్‌తో 455 కిలోమీటర్ల ప్రయాణం
- కియా మోటార్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: పర్యావరణ హితమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పీల్చే గాలిలో నాణ్యత పెంచడానికి విద్యుత్తు కార్లు ఎంతో దోహదపడతాయని ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో సౌరవిద్యత్తు యూనిట్ రూపాయిన్నరకే లభించే దిశగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. అమరావతి సచివాలయంలో కియా కార్లు, ఛార్జింగ్ స్టేషన్‌ను ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మూడు రకాల కార్లను కియా సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వగా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రారంభించారు. వీటికి సంబంధించి ఆయన ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్‌ను సచివాలయంలో ఆయన అందుబాటులోకి తెచ్చారు. కియా కొత్త ఎలక్ట్రిక్ కారును ప్రారంభించి టెస్ట్ డ్రైవ్‌ను సీఎం పరిశీలించారు. రాష్ట్రంలో కాలుష్యం తగ్గించే వాహనాల ప్రోత్సాహకానికి కియా సంస్థతో ఈ మేరకు ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. భవిష్యత్ తరం ప్రపంచ శ్రేణి రవాణా భాగస్వామ్యం పేరుతో నిర్వహించిన ఈ తరువాయి 2లో..



# రాజకీయంలో ప్రజలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారు

- ఎక్కడినుంచి పోటీచేస్తానో ఫిబ్రవరిలో ప్రకటిస్తా
- జగన్ అసెంబ్లీకి వెళ్లరు.. కరవుపై ప్రశ్నించరు..
- సమస్యకు దీర్ఘకాల పరిష్కారమే సమాధానం
- పరస్పరం తిట్టుకుంటే ప్రయోజనమేముంది
- జగన్, బాబులపై పవన్ విమర్శనాస్త్రాలు



అనంతపురం: ప్రజల ఆకాంక్షల ప్రకారం రాజకీయ వ్యవస్థ నడవట్లేదని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ విమర్శించారు. రాయలసీమలోని కొన్ని ప్రాంతాల ప్రజలను నాయకులు కేవలం ఓటు బ్యాంకుగా పరిగణించినంత కాలం ఇక్కడ అభివ ృద్ధి ఎప్పటికీ జరగదని వ్యాఖ్యానించారు. అనంతపురం జిల్లాలో 'జన తరంగం' పేరిట ఐదు రోజుల పాటు పర్యటించిన ఆయన గురువారం విలేకరుల సమావేశంలో తరువాయి 2లో..



# బాబుకు తెలంగాణతో పనేంటి?

తిత్లీ బాధితులను ఆదుకోరా? .. వైఎస్ జగన్

శ్రీకాకుళం : రాష్ట్రం ప్రజానీకం ప్రకృతి విపత్తులతో తీవ్ర ఇబ్బందుల్లో ఉంటే చంద్రబాబు పక్క రాష్ట్రంలో పాలన సాగించేందుకు వెళ్లడని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ విమర్శలు గుప్పించారు. తిత్లీ తుపాను దెబ్బకు అతలాకుతలమైన ఉత్తరాంధ్రను పట్టించుకోకుండా చంద్రబాబు తెలంగాణలో రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. చిలకలపాలెంలో జరిగిన బహిరంగ సభలో వైఎస్ జగన్ టీడీపీ పాలనపై నిప్పులు చెరిగారు. తిత్లీ తుపానుతో ఒక్క ఎచ్చెర్ల మండలంలోనే 1200 ఎకరాల్లో పంట నష్టపోయామనీ, కానీ ఆ మొత్తాన్ని అధికారులు 400 ఎకరాలకు కుదించారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఏ తరువాయి 2లో..

## డీసీపీ, ఏసీపీ తీరుపై సుహాసిని మండిపాటు



హైదరాబాద్: కూకట్‌పల్లి ప్రజాఫ్రంట్ అభ్యర్థి నందమూరి సుహాసిని పోలీసులపై మండిపడుతున్నారు. మాదాపూర్ డీసీపీ, కూకట్‌పల్లి ఏసీపీపై కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఆమె ఫిర్యాదు చేశారు. కూకట్‌పల్లి ఏసీపీ సురేంద్ర బహిరంగంగా టీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు డీసీపీ బంధువు, కృష్ణారావుకు ఏసీపీ బంధువు అని చెప్పారు. తమ కింద పనిచేస్తున్న పోలీసుల ద్వారా ఓటర్లను బ్రయబ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కూకట్‌పల్లిలో పోలింగ్ ప్రశాంతంగా జరగాలంటే... ఏసీపీ, డీసీపీలను వెంటనే బదిలీ చేయాలని సుహాసిని డిమాండ్ చేశారు. బాలాజీనగర్‌లో తమ బంధువులను టీఆర్ఎస్ కార్యకర్తలు దూషించి, దాడి చేస్తే పోలీసులు అడ్డుకోలేదని ఆవేశం వ్యక్తం చేశారు.

తిత్లీ తుఫాన్

## ఏపీకి కేంద్రం సాయం


తిత్లీ తుఫాన్ (ఫైల్ ఫోటో)

న్యూఢిల్లీ: తిత్లీ తుఫాన్‌తో దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు ముందుకొచ్చింది. తిత్లీ తుఫాన్‌తో శ్రీకాకుళం జిల్లా తీవ్రంగా నష్టపోయిన తరువాయి 2లో..

# పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

- 65 వేల కోట్లతో 125 సంక్షేమ పథకాల అమలు
- రెండో విడత గ్రౌండింగ్ మేళాలో 14,226 యూనిట్ల పంపిణీ
- రాయితీ పెంచుతూ చేతివృత్తుల వారికి పనిముట్లు పంపిణీ
- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



భీమునిపట్నం: రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 665 వేల కోట్లతో 125 రకాల సంక్షేమ పథకాలను పంపిణీ చేయడం రాష్ట్రంలో ప్రథమమని అన్నారు. గురువారం భీమిలి చౌదరి గ్రౌండ్స్‌లో నిర్వహించిన రెండో విడత గ్రౌండింగ్ మేళాలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని లబ్ధిదారులకు యూనిట్లను, ఆదరణ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండో విడత గ్రౌండింగ్ మేళాలో 14,226 యూనిట్ల పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. సంబంధిత యూనిట్లను లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే ఆ సొమ్మును పలు బ్యాంకుల్లో రాయితీగా జమ చేసినప్పటికీ నేటి వరకు చాలా బ్యాంకులు కొంతమంది లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయలేదన్నారు. ఫలితంగా లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయారన్నారు. సదరు బ్యాంకులపై తక్షణ చర్యలు గైకొనడం ద్వారా ఈ మెగా గ్రౌండింగ్ మేళాను విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. చేతివృత్తులే జీవనాధారంగా బ్రతికే బడుగు, బలహీన వర్గాల వారికి ఆదరణ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈసారి రాయితీ పెంపుచేయడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్-2 డా. ఎ. శిరి, విఎంఆర్‌డిఎ కార్యదర్శి శ్రీనివాస్, డిఆర్‌డిఎ ఇడి గౌరీదేవి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బి. మణి శంకర్ నాయుడు, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాడు వెంకటప్పడు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కె. నాగభూషణరావు, భీమిలి ఎంపీపీ వై. కృష్ణవేణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్.

# టిడిపి భీమిలి డివిజన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 63వ వర్ధంతి

భీమునిపట్నం: భారత రాజ్యాంగ నిర్మాత, దాదా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ 63వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భీమిలి డైట్ వద్ద, 15వ వార్డు రెల్లివీధి మరియు యస్.సి.సెల్ రాష్ట్ర మాజీ అద్యక్షులు భాగం గోపాల్ ఇంటివద్ద ఉన్న అంబెడ్కర్ విగ్రహాలకు డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు మరియు ఉత్తరాంధ్ర దళితనాయకుడు భాగం గోపాల్ లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ... బ్రిటీష్ చెరనుండి భారతదేశం కి విముక్తి లభించిన తరువాత , భారత రాజ్యాంగం ఏ విధంగా ఉండాలి, ఏ విధమైన చట్టాలు ఉండాలనే దానిపై ప్రపంచ దేశాలలో అమలవుతున్న రాజ్యాంగాన్ని గుర్తించి, అందులో మనకు ఉపయోగ పడే వాటిని సమకూర్చి రాజ్యాంగాన్ని తయారు చేసి దేశానికి అందించడం జరిగిందని ఈవిధంగా అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అయిరి. ఆరోజు అంబెడ్కర్ రచించిన రాజ్యాంగమే భారత దేశానికి వెన్నుముకగా ఉందని, అలాంటి



మహానుభావుడు సూచించిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని గంటా నూకరాజు సూచించిరి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గాడు సన్యాసినాయుడు, కాసరపు నాగరాజు, అప్పికొండ అప్పల నాయుడు, పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు పైడిపల్లి ఎల్లయ్యమ్మ, గండిబోయిన పొలిరాజు, కంచెర్ల కామేష్, గూడుపు రాజు, ఊళ్ళ దుర్గారావు, ఊళ్ళ నర్సింగరావు, మురళి, కృష్ణారావు మాస్టర్, ఖవ్వూ విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులు, బాగం లక్ష్మీ, పైడిపల్లి నర్సింగరావు, మట్టా దాసు తదితరులు పాల్గొన్నారు.

# 8న ఘంటసాల, వి.రామకృష్ణ స్వరార్చన

**- పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం: ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవాల సందర్భంగా ఈ నెల 8న ఘంటసాల, వి.రామకృష్ణ స్వరార్చన పేరిట సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు తెలిపారు. గురువారం ఎం.వి.పి.కాలనీలోని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు తన నివాసంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ ఈ నెల 8న సాయంత్రం 6 గంటలకు కళాభారతి ఆడిటోరియంలో సినీ సంగీత విభావరితోపాటు జానపద నృత్యాలు, మిమిక్రీ వంటి ప్రదర్శనలు ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా గాయకులు వైజాగ్ రామకృష్ణ కళామిత్ర, ప్రముఖ రచయిత్రి చెక్కా రమాదేవికి ఆత్మీయ పురస్కారం అందజేస్తున్నామన్నారు. 8న సాయంత్రం జరిగే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు, సెంచూరియన్ యూనివర్సిటీ విసి డా॥ జి.ఎస్.ఎన్.రాజు, రాజ్యసభ మాజీ సభ్యులు పద్మశ్రీ డా॥ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, వైకాపా విశాఖ లోక్‌సభ నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వి.వి.సత్యనారాయణ తదితరులు హాజరు అవుతారన్నారు. కళాకారులు, కళాభిమానులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, ముఖ్య సలహాదారు మల్లిపూడి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు బొమ్మిడి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఇందిరా సాహిని, లలిత గీతాల రచయిత కొసనా తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ లౌకికవాద పరిరక్షణ

## సిపిఐ,సిపిఐ(ఎం) ర్యాలి




విశాఖపట్నం: డిసెంబరు 6వ తేదీ నాటి కి బిజెపి, ఆర్ఎస్ఎస్ లు అయోద్యలో బాబ్రీమసీదును కూల్చివేసి 26ఏళ్ళు అవుతోంది.ఈ సందర్భంగా నగరంలో ఈ రోజును రాజ్యాంగ పరిరక్షణ లౌకికవాదం పరిరక్షించాలని కోరుతూ డిసెంబర్ 6వతేదీ అంబేడ్కర్ భవనం నుండి గాంధీవిగ్రహం వరకు సిపిఐ, సిపిఐ(ఎం)పార్టీల అద్వార్యంలో ర్యాలి జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు కా॥ సిహెచ్ నర్సింగరావు మట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నా బిజెపి ప్రభుత్వం గత 4సం॥లలో మైనార్టిలు, దళితులు పై దాడులు చేస్తున్నది, చివరకు లౌకికవాదన్ని ప్రశ్నర్థకంగా మర్చివేశింది, డా బిఆర్ అంబేద్కర్ నిర్మించిన రాజ్యంగంలో నుంచి లౌకికవాదన్ని చేరిపి వేయాలని, ఆ స్థనంలో మనుదర్మన్ని ప్రవేశ పెట్టలని చుస్తుంది, బిజెపిఅధికారంలోకి వచ్చినతర్వాత దేశంలో అనేక మతఘర్షనలు, దళితులుపైదాడులు పెరిగాయి. మన రాజ్యాంగంలో మతం వ్యక్తిగత విషయంమని దీనిని రాజకీయాలలోకి చొప్పించ కుడదని ఉంది. కాని బిజెపి మతరాజకీయాలు చేస్తు తన పబ్బంగడుపుకుంటుందని, కోర్టులు ఇచ్చిన తీర్పుల కు ఎమాత్రం గౌరవం ఇవ్వాడంలేదని, అయోద్యాపై సుప్రీం కోర్టు జనవరికి వాయిదావేస్తే దాన్నికుడా తప్పుబట్టరని, దక్షిణన బారిమల ఉత్తరాదిన అయోద్యను ముందుకు తీసుకువచ్చి మళ్ళి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్నాదని అన్నారు.

ఈ ర్యాలీలో సిపిఎం, సిపిఐ పార్టీల కార్యకర్తలు, ముస్లిం మతపెద్దలు , అమ్ఆద్మీనాయకులు ప్రజతంత్ర వాదులు, అభ్యుదయవాదులు, పార్టీసభ్యులు సారుభుతి పరులు పోల్గొన్నారు

# వివేకానందలో అంబేద్కర్ వర్ధంతి

విశాఖపట్నం: స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలో గురువారం భారత రాజ్యాంగ నిర్మాత, ముగ్గురు గురువుల శిష్యుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని విద్యా సంస్థల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలను వేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అంబేద్కర్ సమరాజ్యం స్వప్నంగా, బహుజన హితం లక్ష్యంగా బుద్దుడు, పూలే, కబీరులను తన గురువులుగా ఎంచుకుని సమీకరించు, సాధించు అను నినాదాలను నిమ్నజాతుల గుండెల్లో నింపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని, ఆయన పోరాటం ప్రధానంగా భారతీయ సమాజంలో నెలకొన్న సామాజిక అంతరాలను రూపుమాపడానికి అంబేద్కర్ తనదైన ఆలోచన విధానంతో ముందుకు వెళ్ళారని, విద్య వల్లనే మనిషికి జ్ఞానం వస్తుంది. సంస్కారం అలవడుతుంది. విద్యా లేకపోవడం వల్ల అనేక విధాలుగా మోసపోతారని తెలియజేసిన వ్యక్తిగా అంబేద్కర్‌ను కొనియాడారు. అందరినీ కూడా విద్యావంతులను చేయడమే ఆయన లక్ష్యమని, అణగారిన వర్గాలను జాగృతం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ జాతికి కల్పించిన హక్కులను దుర్వినియోగం చెయ్యకుండా ఆయన ఏదైతే కోరుకున్నాడో అటువంటి సమ సమాజ నిర్మాణాన్ని అందివ్వడమే అంబేద్కర్‌కు మనమందరం ఇచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతిని జరిపిన వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్




విశాఖపట్నం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 62వ వర్ధంతి సంధర్భంగా వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆఫీసు వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించటం జరిగింది. డా॥బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావి అని అణగారిన వర్గాల అభ్యున్నతికి తోడ్పడ్డారని, యస్సీ,యస్టీ,బి.సి., మైనార్టీలు స్వేచ్ఛగా చదువుకుంటున్నారంటే ఆయన రాసిన రాజ్యాంగం వలనే అని ఆయన ఆశయ సాధనకు యువత అంతా పాటుపడవలసిన అవసరం ఉన్నదని అన్నారు.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్, కోటి రవికుమార్, ఎమ్.సురేష్, ఎమ్.కళ్యాణ్, విద్యార్థి నాయకులు పి.సుధీర్‌పాల్, కుమారస్వామి, క్రాంతికిరణ్, సాయికృష్ణ, రంజిత్, పవన్, విజయక్రిష్ణ, లీలాకృష్ణ, వెంకటేష్, విజయ్, వినోద్, సంజయ్, జాన్సన్, ధనుష్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కష్టపడితే పోటీ పరీక్షల్లో విజయం తధ్యం

## డీఆర్‌డీఏ పీడీ వి.సత్యసాయిశ్రీనివాస్



అనకాపల్లి : పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులు కాకపోతే దానిని విజయంగా మలచుకునేందుకు ప్రయత్నించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) పథక సంచాలకులు వి.సత్యసాయి శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యావృద్ధి సంస్థ సహకారంతో శ్రీ గౌరీ గ్రంధాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న డీఎస్సీ-ఎస్‌జీటీ ఉచిత శిక్షణా తరగతులను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ద్దేశించి ఆయన మాట్లాడుతూ అసంతృప్తి, నిరాశలకు గురై చాలా మంది యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోటీ పరీక్షల్లో కష్టపడితే విజయం సాధ్యమన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైనదని సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకే వుందని సత్యసాయి శ్రీనివాస్ అన్నారు. శ్రీ గౌరీ గ్రంధాలయం ద్వారా శిక్షణ పొందుతున్న అభ్యర్థులందరూ ఉతీర్ణత సాధించాలని ఆయన అకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత స్థానంలో చూడాలని ఆశిస్తారని ఆ దిశగా విద్యార్థులు పయనించాలని దిశ, దశ నిర్దేశించే కొన్ని ఉదాహరణలు వివరించారు. గౌతమ బుద్దుడు చెప్పిన తన చివరి మాటలు జీవితం చాలా విలువైనది దానిని రక్షించుకో అన్న సూక్తిని అందరూ పాటించాలన్నారు. అలాగే మహాకవి శ్రీశ్రీ, దాశరధి రంగాచార్య వంటి రచయితలు చెప్పిన అమూల్యమైన విషయాలతోపాటు మన జీవితంలో ఎదుర్కొన్న అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో శ్రీ గౌరీ గ్రంథాలయం అధ్యక్షుడు మళ్ల సత్యనారాయణ, కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, ప్రొగ్రాం కో-ఆర్డినేటర్ మళ్ల బాపునాయుడు, సహాయ కార్యదర్శి కర్రి గంగాధర్, సభ్యులు బొడ్డేడ జగ్గఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

సుకురు - పలిబా
- మాచ్‌కుండ్ రోడ్ - ఫేజా -
పద్మ్వా సెక్షన్ వద్ద
ఓవర్ హెడ్ ట్రాక్షన్ వైర్లు విద్యుత్ ప్రవాహితముగా మారుటకు సంబంధించి బహిరంగ ప్రకటన

| క్ర.సం. | సెక్షన్ | డివిజన్ | ఛార్జింగ్ తేదీ |
| --- | --- | --- | --- |
| 1 | [illegible] | [illegible] | 25.02.2019 |

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ Con/ విశాఖపట్నం
PR-93/CB/18-19

మొదటి పేజీ తరువాయి

# పర్యావరణ హిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతా

కార్యక్రమం అట్టహాసంగా సాగింది.

కారులో రయ్.. రయ్..

సచివాలయంలో ఎలక్ట్రికల్ కారులో ముఖ్యమంత్రి ప్రయాణం చేశారు. కియా కారు సౌకర్యవంతంగా ఉన్నాయని అన్నారు. ఇక్కడ తయారైన కియా కార్లలో 90 శాతం దేశీయ అవసరాలకు సరిపోతాయని, 10 శాతం ఎగుమతులకు అవకాశం ఉంటుందన్నారు. వెనుకబడిన అనంతపురం జిల్లా జాతకం కియా అడుగుపెట్టడంతో పూర్తిగా మారిపోయిందని, ఇసుజు, హీరో, భారత్ ఫోర్జ్, అశోక్ లేల్యాండ్, అమర్‌రాజా వంటి ఆటో రంగ సంస్థలతో ఏపీ ఆటోమొబైల్ హబ్‌గా మారిందన్నారు. 7300 మూడు చక్రాల ఎలక్ట్రిక్ వాహనాలను త్వరలో వ్యర్థం సేకరణ ప్రక్రియలో వినియోగించాలని నిర్ణయించినట్లు సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఐఐసీ ఎండీ ఎ. బాబు, కియా మోటర్స్ సీఈవో షిమ్ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. అత్యంత ఆధునిక నిరో హైబ్రిడ్, నిరో ప్లగ్ ఇన్ హైబ్రిడ్, నిరో ఎలక్ట్రికల్ కార్లను రాష్ట్ర ప్రభుత్వానికి బహుమతిగా కియా మోటార్స్ ఇచ్చింది. ఒకసారి ఛార్జింగ్ చేసుకుంటే 455 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేసే వీలుంది. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథ్‌రెడ్డి, ఉన్నతాధికారులు, కియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజకీయంలో ప్రజలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారు

మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేసే విషయం ఫిబ్రవరిలో వెల్లడిస్తానని చెప్పారు. ప్రతిపక్ష నేత జగన్ అసెంబ్లీకి వెళ్లరు.. అనంతపురం కరవు గురించి ప్రశ్నించరని విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో తన పర్యటన అనుభవాలను మీడియాకు వెల్లడించారు.

"నవంబరు 27 వరకు జిల్లాలో 47 శాతం తక్కువగా వర్షపాతం నమోదైంది. గతంలో ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు పెట్టి రెయిన్ గన్స్ ఏర్పాటు చేసింది. కానీ రైతులకు అవి ఏ మాత్రం ఉపయోగపడడం లేదు. నీళ్లు లేక కనీసం ఒక ఎకరం కూడా తడవలేదని రైతులే స్వయంగా తెలిపారు. రెయిన్ గన్ల వల్ల ఎంతో మందికి కమీషన్లు మాత్రం దక్కాయి. అయితే రాష్ట్రంలోని రైతులంతా సంతోషంగా ఉన్నారని చంద్రబాబు జాతీయ మీడియాను నమ్మించారు. క్షేత్ర స్థాయిలో రైతులు పడుతున్న వెతలను కప్పిపుచ్చి భ్రమలు కల్పిస్తున్నారు. ఇలాంటి రైతులందరికీ జనసేన మద్దతు తెలుపుతోంది. ఓ దశాబ్దంపాటు ఈ ప్రాంతంపై సరైన ప్రణాళిక లేకపోతే అనంతపురం జిల్లా ఎడారిగా మారిపోయే ప్రమాదముందని వాతావరణ శాఖ గతంలో హెచ్చరించింది. చేనేత కార్మికుల బాధలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది. దీని పరిష్కారం కోసం దీర్ఘకాలిక పరిష్కారం కోసం జనసేన ఆలోచిస్తోంది.

జిల్లాలో ఉన్న యువతకు ప్రతిభ ఉంది. వీరి ప్రతిభ పక్క రాష్ట్రాల వారికి, ఇతర దేశాల వారికి ఉపయోగపడుతోంది. అలాంటి వీరిని ఈ ప్రాంత అభివ ృద్ధికే ఎందుకు వాడుకోలేకపోతున్నాం. యువతకు ప్రత్యేక కేటాయించి తక్కువ భూమిలో ఎక్కువ ఉత్పాదన చేసేలా ప్రణాళిక తీసుకురావాలి. సమగ్రమైన నీటి ప్రణాళిక అమలు చేయాలి. ప్రతిపక్షానికి నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే అసెంబ్లీలో అనంతపురం కరవు గురించి మాట్లాడాలి. వలసల గురించి మాట్లాడాలి. ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకొని తిట్టుకుంటే ఏ ప్రయోజనం ఉండదు" అని పవన్ అన్నారు.

## బాబుకు తెలంగాణతో పనేంటి?

ప్రభుత్వాధినేత అయినా తుపాను రాకముందే జాగ్రత్త పడతారు. నష్ట నివారణ చర్యలపై దృష్టి పెడతారు. పక్కనున్న ఒడిషాలో ప్రభుత్వం అలానే వ్యవహరించింది. కానీ, బాబుకు అవేమీ పట్టవు. తిత్లీ ప్రభావంతో ఏపీలో 3,435 కోట్ల నష్టం జరిగిందని బాబు కేంద్రానికి లేఖ రాస్తాడు. కానీ, బాధితులను ఆదుకోవడానికి ముందుకురాడు. కేవలం రూ.520 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటాడు. అంటే నష్టపోయిన దానిలో కేవలం 15 శాతం మాత్రమే ఇచ్చి గొప్పలు చెప్పుకుంటాడు. ప్రభుత్వం ఎంతో చేసినట్టు బస్సులకు ఫొటోలు పెట్టి పబ్లిసిటీ చేసుకుంటాడు. చంద్రబాబు వ్యవహారం ఎలా ఉందంటే.. శవంపై చిల్లర ఏరుకునే తీరుగా ఉంది అని వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు.

# ఏపీకి కేంద్రం సాయం

సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తిత్లీ తుఫాన్ సాయం కింద ఏపీకి రూ.539.53 కోట్లు అదనంగా ఇవ్వాలని నిర్ణయించింది. ఇక, వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న కేరళ రాష్ట్రానికి రూ. 3050 కోట్ల అదనపు సాయాన్ని అందజేయనునంది. ఈ మేరకు ప్రతిపాదనలకు కేంద్ర హోంశాఖ హైలెవల్ కమిటీ గురువారం ఆమోదం తెలిపింది.

అక్టోబర్ నెలలో సంభవించిన తిత్లీ తుఫాన్ ధాటికి శ్రీకాకుళం జిల్లా చిగురుటాకులా వణికిపోయింది. జిల్లాలో తుఫాన్ తీవ్రమైన విధ్వంసాన్ని మిగిల్చింది. జిల్లాలోని అనేక చోట్ల తుఫాన్ ధాటికి జనజీవనం అస్తవ్యస్తమైంది. పెద్దసంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. తిత్లి బాధితులు చాలామంది ఇప్పటికీ ప్రభుత్వం నుంచి సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

# దివ్యాంగ విద్యార్దులకు దీవిస్ లేబరేటరీ సంస్థ బేగ్స్ నోట్ పుస్తకాలు పంపిణి



భీమునిపట్నం: భవిత కేంద్రం లో గల దివ్యాంగ విద్యార్దులకు దీవిస్ లేబరేటరీ సంస్థ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.ఎన్ రావు సుమారు పదివేల రూపాయులు విలువ గలిగిన పిల్లలకు స్కూల్ బేగ్స్ నోట్ పుస్తకాలు పంపిణి చేశారు. పిల్లల కేటగిరీల గురించి అలవాటుల గురించి అడిగి తెలుసుకున్నారు.పిల్లలు చేససే కార్యక్రమాలు గురించి అడిగారు.ఈ కార్యక్రమంలో దీవిస్ సిబ్బంది నాగరాజు ఎం.ఇ.ఓ కె ఎ.బాలమణి ఐ ఇ ఆర్ టి లు కెజియా కుమారి, ఎస్.ఎస్.ఎస్.కుమారి తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

## గీతం యూనివర్సిటీ అద్యక్షుడు ఎన్ .శ్రీ భరత్

కంచరపాలెం: పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం గా ఎం .పి .ఎం ట్రస్ట్ పనిచేస్తుందని దివంగత నేత ఎమ్మెల్సీ ఎం .వి.వి.ఎస్ మూర్తి మనవడు గీతం యూనివర్సిటీ అద్యక్షుడు ఎన్ .శ్రీ భరత్ పేర్కొన్నారు. ఈమేరకు టీడీపీ 41 వ వార్డు అద్యక్షుడు పెంటకోట త్రినాథ్ రావు ఆధ్వర్యంలో ఎం .పి .ఎం ట్రస్ట్ , ఎన్టీఆర్ సేవాసమితి ఆధ్వర్యంలో గీతం దంత శాల సౌజన్యంతో జీవీఎంసీ 41 వ వార్డు పరిది అశ్వనిపాలెం ఆదర్శ్ బస్తి సామాజిక భవనం వద్ద నిర్వహించిన ఉచిత వైధ్య శిబిరంలో పాల్గున్న ఆయన ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ఇప్పటికే గీతం హాస్పత్రి ద్వారా నియోజకవర్గం వార్డు ల వారీగా పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించి కంటి చూపు సరిగ్గా లేనివారికి ఉచితంగా కళ్ల అద్దాలు పంపిణీచేయడం జరిగిందన్నారు. ఉచిత వైధ్య శిబిరంలో 1500 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వైద్యులు తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు మాజీ కార్పొరేటర్ పెంటకోట వీరలక్ష్మి , కోలని సభ్యులు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గున్నారు.

# క్రీడాకారునికి సీతారామ్ అభినందన

అనకాపల్లి... పట్టణంలోని వేల్పుల వీధికి చెందిన ఎస్ఆర్‌పి జిమ్ విద్యార్థి వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు లాల్‌బషీర్‌ను జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారామ్ గురువారం ప్రత్యేకంగ అభినందించారు. గత నెల 26 నుండి 30వ తేదీ వరకు అస్సాంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో 81 కేజీలు విభాగంలో బషీర్ రెండో స్థానాన్ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సీతారామ్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి అనకాపల్లి ఖ్యాతి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోచ్ కర్రిమత్తుల శ్రీనువాసరావు, గుండ్రపు నీల, కర్రిమత్తుల సాయి,కొరాడ జగదీష్, రాజనాల శ్రీకాంత్, కోరుకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మస్తాన్‌బాబాకు ఘననివాళి

అనకాపల్లి: కశింకోట మండలం బయ్యవరం గ్రామంలో గల మస్తాన్ బాబా సమాధి వద్ద జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుల కొణతాల సీతారాం గురువారం నివాళు లర్పించారు. బాబా ప్రధమ వర్ధంతిని పురస్కరించుకుని దర్గాను సందర్శించిన సీతారాం ముందుగా సమాధిపై శాలువా కప్పి , అనంతరం దర్గా పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మస్తాన్ బాబా ఆశయాలకు అనుగుణంగా దర్గాలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాబా సతీమణి షేక్ మీనాబీబీను సీతారాం అభినందించారు.

# సమ సమాజం, దేశ వికాసం అంబేద్కర్ ఆశయం

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్ర విశ్వకళాపరిషత్‌: సమ సమాజ స్థాపన, దేశ వికాసం అంబేద్కర్ ఆశయాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. గురువారం ఉదయం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఏయూలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, సమాన ప్రాతినిధ్యం, సమాన అవకాశాలు ఉండాలని ఆయన ఆకాంక్షించారన్నారు. దశాబ్దాలు గడచినా సుధృఢమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. ఆయన ఆశయాలను, ఆలోచనలను యువతరం ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.రామ మోహన రావు, అంబేద్కర్ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.శోభశ్రీ, డీన్‌లు, అధికారులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీ, బిసి 'సి' సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.రామ మోహన రావు, డి.సూర్య ప్రకాశ రావు, డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, అసోసియేషన్ అధ్యక్షులు ఆచార్య పి. అర్జున్, కోశాధికారి ఆచార్య ఎన్.ఎ.డి.పాల్ కార్యనిర్వహక సభ్యులు ఆచార్య నల్లా సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు రక్తదానం చేశారు.

# కీచక సిఐలను సస్పెండ్ చేయాలి

## మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్

## సన్నపనేని రాజకుమారికి వినతిత్రం సమర్పణ



చోడవరం: విశాఖ జిల్లా చోడవరం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నభోజనం వంటలు చేసే కార్మికులను అర్థాంతరంగా నిలుపుదల చేసి ఈ పథకాన్ని ''నవప్రయాస్'' అనే ప్రైవేట్ సంస్థకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చోడవరంలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న మహిళలపై చోడవరం సిఐ శ్రీనివాసరావు, అనకాపల్లి సిఐ అవతారం కీచకవతారమెత్తి మహిళలను చిత్ర హింసలకు గురిచేశారు. ఆందోళనలో పాల్గొన్న మహిళలను మగ పోలీసులు తాకడం చేయడం చట్టవిర్ధుం. కానీ మగవారై సిఐలు, ఎస్ఐలుసైతం మహిళలపై చెప్పుకోలేనిచోట్ల పిడిగుద్దులు గుద్దారు. నడుంపైన, చాతీపైన చేతులు వేసి లాగడంతోపాటు, గోళ్లతో రక్కారు. పిడిగుద్దలు గుద్దారు. జాకెట్లు, చీరలు లాగేసి చింపేశారు. జుట్టపట్టుకుని ఈడ్చుకెళ్లి వ్యానుల్లో పడేశారు. నోటికి వచ్చినట్లు బూతులు తిట్టారు. ఈ విధంగా మహిళలపై మగపోలీసులే దుర్మార్గంగా వ్యవహరించారు. ఈ ఘటనపై విచారణ జరిపి, ఈ దుర్మార్గానికి పాల్పడిన ఇద్దరు సిఐలను సస్పెండ్ చేయాలని కోరుతున్నాం. ఇంతటితో ఆగక మహిళలని కూడా చూడకుండా అర్ధరాత్రి 11 గం॥ల వరకు చోడవరం పోలీసు స్టేషన్‌లోనే ఉంచారు. శాంతియుత ఆందోళనకు స్టేషన్ బెయిల్ మంజూరు చేయవచ్చు. కానీ అనంతరం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచకుండానే విశాఖపట్నం సెంట్రల్ జైలుకు 16 మందిని రిమాండ్‌కు తరలించారు. ఈ విధంగా చట్టాన్ని, నిబంధనలను తుంగలో తొక్కి మహిళలపై కక్షపూరితంగా పోలీసులు తీరు ఉన్నది. ఇది సభ్య సమాజానికి సిగ్గుచేటు. మహిళలపై ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తమరు జోక్యం చేసుకుని తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తివేయాలని కోరుతున్నాం. ఈ పథకం ద్వారా పిల్లలకు అన్నంపెట్టే వంటమ్మల పొట్టకొడుతున్న నవప్రయాస్ సంస్థకు భోజన పథకాన్ని అప్పగించొద్దని మా పొట్టలు కొట్టొద్దని, మహిళలు నిరసనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాత పద్దతిలోనే వంటలు వండే మహిళలకే ఈ పథకాన్ని ఉంచాలని కోరుతున్నాం. నవప్రయాస్‌తో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలి. మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి. ఇప్పటి వరకు బకాయి వున్న బిల్లులు చెల్లించే విధంగా తమరు కోక్యం చేసుకోవాలని కోరుతున్నాం. అనంతరం నన్నపనేని రాజకుమారి సానుకూలంగా స్పందిస్తూ పై సమస్యపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ (సిఐటియు) ఎస్.అరుణ, ఐసిడిఎస్ మహిళా అధికారులు పాల్గొన్నారు.

### 12 నుంచి గీతంలో ఇన్‌స్పైర్ శిబిరం

సాగర్‌నగర్‌: సైన్స్ పట్ల విద్యార్థులలో ఆసక్తిని పెంచడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 12 నుంచి 16వ తేదీ వరకు ఇన్‌స్పైర్ పేరిట కళాశాల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మీ తెలిపారు. భౌతిక, రసాయనిక, గణిత శాస్త్రాలతో పాటు జీవ శాస్త్రాలపై నిపుణల ప్రసంగాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఈ ఏడాది ఇన్‌స్పైర్ కార్య క్రమంలో ప్రముఖ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్ కె.ఆర్. ప్రసాద్ (రసాయన శాస్త్రం) ,ప్రొఫెసర్ ఎ.సుబ్ర మణ్యం(భౌతిక శాస్త్రం), ప్రొఫెసర్ డి.ఎన్.రావు (బయోకెమిస్ట్రి), డాక్టర్ గీతా కె.వేముగంటి (మెడికల్ సైన్స్) , ప్రొఫెసర్ బి.ఎల్.ఎస్ ప్రకాశ్ రావులు హజరై ప్రసంగింస్తారని తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

## ప్రారంభకులు గీతం అధ్యక్షుడు శ్రీభరత్



సాగర్‌నగర్‌: ఎమ్.పి.ఎమ్. ట్రస్టు మరియు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని గురువారం 41వ వార్డు ఆశవాణిపాలెంలో ఉచిత వైద్య శిబిరాన్ని గీతం అధ్యక్షడు ఎమ్.శ్రీభరత్ ప్రారంభించారు. ఈ వైద్య శిభిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసు కునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న గ్రామ పెద్దలను కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులుకు ఉచితంగా వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో అరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు.

ఆశవానిపాలెంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో అధికశాతం కంటి సమస్యలు, వినికిడి, మోకాళ్ళు నొప్పి సమస్యలతో బాధ పడుతున్నట్లు వైద్యులు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 220 మందికి దంత పరీక్షలు, 250 మందికి కంటి వైద్య పరీక్షలు, 200 మంరికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 220 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు పి.వరలక్ష్మీ, పి.త్రినాధ్ రావు ట్రస్ట్ నిర్వాహకులు లేళ్ళ కోటేశ్వరరావు, టి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత టీటీ పోటీలు ప్రారంభం

## దేశంలోని వివిధ రాష్ట్రాల క్రీడాకారుల రాక



సాగర్‌నగర్‌: అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా అఖిలభారత స్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల టేబుల్ టెన్నిస్ పోటీలకు (పురుషుల) గురువారం తేది:06-12-2018న గీతంలో కోడి రామమూర్తి ఇండోర్ స్టేడియంలో పారంభం అయ్యాయి.

దేశంలోని 80 విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది క్రీడాకారులు, 120 మంది మేనేజర్లు, క్రీడా పర్యవేక్షకులు పాల్గొనున్న ఈ పోటీలను ఈ నెల 8వ తేదీ వరకు నిర్వహిస్తామని గీతం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు.

ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకూ గీతం లోనే జరిగే అఖిల భారత స్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల టేబుల్ టెన్నిస్ పోటీలకు నార్త్‌జోన్, ఈస్ట్‌జోన్, వెస్ట్‌జోన్, సౌత్ జోన్‌ల నుంచి నాలుగు జట్లు చొప్పున 16 జట్లును ఆయా జోన్‌లలో జరిగిన పోటీల ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు. మొత్తం 16 జట్లు అఖిల భారత లీగ్ కమ్ నాకౌట్ పోటీలలో టైటిల్ కోసం తలపడతాయన్నారు.

గత ఏడాది జరిగిన పోటీలలో పశ్చిమ బెంగాల్ జట్టు ప్రధమ స్థానంలో నిలవగా ముంబయి విశ్వవిద్యాలయం, ఢీల్లీ విశ్వవిద్యాలయం, అన్నా విశ్వవిద్యాలయం (చెన్నై) జట్లు వరస స్థానాలలో నిలిచాయన్నారు.

విశాఖలో మొదటి సారిగా గీతం ఆతిధ్యంలో అఖిలభారత టేబుల్ టెన్నిస్ పోటీలు జరుగుతున్నాయని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి తెలిపారు.

# రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి శంకుస్థాపన చేసిన మంత్రి



అనకాపల్లి : రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రహదారులు భవనాల శాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం లక్ష్మీదేవి పేట వద్ద శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో కాలంగా ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంచను తీర్చేందుకు బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత దేశానికే కాదు, ప్రపంచ దేశాలకే ఆదర్శమహనీయుడని, రాష్ట్ర రహదారుల, భవనాల శాఖామాత్యులు చింతకాయల అయ్యన్నపాత్రులు కొనియాడారు.గురువారం రైల్వేస్టేషన్ దరి రింగురోడ్డు జంక్షన్‌లో లక్ష్మీదేవిపేట, రైల్వేఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి 53 కోట్లతో నిర్మించే శిలాపలకానికి ఆయన శంకుస్థాపన చేసారు. త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆర్ఎన్‌బి అధికార్లుకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ వంటి మహనీయులు వర్ధంతిరోజున రైల్వేబ్రిడ్జికు శంకుస్థాపన చేయడం శుభసూచికమని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ అమర్‌రహే , అమర్‌రహే అంటూ ఘనంగా నివాళులర్పించారు.అలాగే అంబేద్కర్, గాంధీ, జ్యోతీరావుపూలే, ఎన్‌టి రామారావు మావడంటే, మావాడని కొంత మంది చెప్పుకోవడం తగదని దేశానికి ఎనలేని సేవలు చేసిన మహనీయులు ఎప్పటికీ చిరస్మరణీయులని అన్నారు. సాధారణంగా ఎన్నికల్లో లేనిపోని వాగ్ధానాలతో ప్రజల ఓట్లుతో గెలిచి మొఖం చాటేస్తారని, కానీ తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబునాయుడు ఎన్నికల వాగ్ధానాలను తూచా తప్పకుండా అమలు చేసే ఘనత రాష్ట్రంలో ఆయనకే దక్కుతుందని కొనియాడారు.రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 25 వేల కిలోమీటర్లు సిసి రోడ్లు వేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. గతంలో పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నపుడే గ్రామాల్లో పనికి ఆహార పథకంలో 90% మేర పూర్తిచేసామని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేయలేని అనేక అభివృద్ధి కార్యక్రమాలు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే శ్రీకారం చుట్టి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో ముందంజలో ఉందని అన్నారు.ఎంపీ ముత్తంశెట్టి శ్రీనువాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ 62వ వర్ధంతి రోజున చరిత్రలో నిలిచిపోయే విధంగా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకు స్థాపన చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. అంబేద్కర్ ప్రపంచ దేశాలకే ఆదర్శ మూర్తని అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని విదేశీయులు సైతం ఎన్నో మార్లు కొనియాడారని గుర్తుచేసారు. అంబేద్కర్ దళిత అగ్ర వర్ణాలకే పరిమితం కాదని, ప్రపంచ దేశాలకే ఆదర్శనీయులని తెలిపారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టించి పని చేస్తున్నారని సుమారు 124 ప్రభుత్వ పథకాలతో ప్రజలకు అనేక సేవలతో చేరువయ్యారన్నారు.ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ గత పాలకులు ఫ్లైఓవర్ బ్రిడ్జినిర్మాణానికి శంకుస్థాపనలు చేసినప్పటికీ కాలయాపనతో పూర్తి చేయలేకపోయారన్నారు.

అ ప్పుడు 24 కోట్లు మాత్రమే బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేసినప్పటికీ ఇప్పుడు పెరిగిన ధరల ప్రకారం సుమారు 54 కోట్లు రూపాయలు మేర బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. స్థానిక నివాసులకు బ్రిడ్జి నిర్మాణం వలన ఎటువంటి ఆటంకం లేకుండా రైల్వే అధికారులతో మాట్లాడి ఫ్లైఓవర్ డిజైన్ రైల్వే స్థలం మీదుగా వచ్చే విధంగా మార్పులు చేసామని దీనిపై స్థానిక ప్రజల్లో అపోహలు పెట్టుకో వద్దని తెలిపారు.1964లో బాబాసాహెబ్ అంబేద్కర్ తొలిసారిగా అనకాపల్లి రైల్వే స్టేషన్ కు వచ్చినపుడు స్థానికులు ఘన స్వాగతం పలికారని అందుకే అంబేద్కర్ జివియంసి పాఠశాలగా నామకరణం చేయడం జరిగిందన్నారు.అయ్యన్నపాత్రులు నియోజకవర్గ వివిధ అభివృది పనులకు 100 కోట్ల రూపాయలు మంజూరు చేసారని కొనియాడారు. త్వరలోనే ఇంటింటికి మినరల్ వాటర్ పథకం పనులు పూర్తిచేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 34 అంగన్వాడీ భవనాలు , 78 పంచాయితీ భవనాలు, 98 బరియల్ గ్రౌండ్‌లు నిర్మించామన్నారు. నియోజక వర్గంలో పారిశుద్ధ్య పనులకు అధిక ప్రాధాన్యత నిస్తున్నామని తడి చెత్త, పొడిచెత్తను వేరు చేసే విషయంలో మండలంలో బగులువాడ గ్రామానికి అవార్డు వచ్చిందన్నారు. తుమ్మపాల గ్రామంలో రోడ్డుకిరు వైపులా డ్రైనేజీల నిర్మాణానికి 4 కోట్లు రూపాయలు, 8 కోట్ల రూపాయలతో తుమ్మపాల, కూండ్రం, రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయని, మరో రెండు కోట్లుతో బొజ్జన్న రోడ్డు నిర్మాణపు పనులు 80% పూర్తయ్యాయన్నారు. స్మార్ట్ సిటీగా అనకాపల్లిని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా మంత్రి అయ్యన్నపాత్రులు నిధులు మంజూరు చేస్తున్నారని అలాగే ఎంపీ ముత్తంశెట్టి శ్రీనువాసరావు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని కొనియాడారు. అనంతరం స్థానిక ఎన్‌టిఆర్ బెల్లం మార్కెట్ యార్డులో ఆదరణ2 రెండవ విడుత గ్రౌండింగ్ మేళాలో 2600 మంది లబ్ధిదారులకు పేదరికంపై గెలుపే ధ్యేయంగా వివిధ వర్గాల వారికి పనిముట్లను మంత్రివర్యులు చింతకాయల అయ్యన్న పాత్రులు, ఎంపీ అవంతిశ్రీనువాస్, ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీచేసారు.ఈ కార్యక్రమంలో తెలుగుధేశం నాయకులు బుద్ధ నాగజగధీశ్వరరావు, మళ్ల సురేంద్ర , డాక్టర్ నారాయణరావు, డాక్టర్ విష్ణుమూర్తి, సత్యవతి , జివియంసి కమీషనర్ రాము, ఆర్‌ఈసిఎస్ చైర్మన్ మలసాల రమణారావు, ఎంపీపీ సావిత్రి , ఆర్డీఓ సూర్యకళ, రైల్వే డిప్యూటీ ఛీఫ్ ఇంజనీర్ విజయవాడ టి సంజీవయ్య, జూనియర్ ఇంజనీర్ కెఎన్‌వీఎల్ శేఖర్, మరో సీనియర్ సెక్షన్ ఇంజనీర్, భానుప్రసాద్, రైల్వే , ఆర్ఎన్‌బి, మార్కెట్‌కమిటీ చైర్మన్ కాయల మురళి, జిల్లా కెలెక్టర్ ప్రవీణ్‌కుమార్, తెలుగుదేశం నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి



అనకాపల్లి : రాజ్యంగ కర్త స్వర్గీయ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం గురవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈసందర్భంగా జసనేన నియోజవర్గ నాయకులు కొణతాల సీతారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల సునీల్, దాడి బుజ్జి, దాడి సన్యాశినాయుడు, నిమ్మదల సురేష్, రంగా, సత్యవినోద్, సురభి, హరీష్, పాముపైడిరాజు, అబ్దుల్ ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

# భీమిలీలో టీడీపీ సభ్యత్వాలు నమోదు

భీమునిపట్నం : భీమిలి డివిజన్ 23,24 వార్డుల్లో లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు ప్రారంభించారు ముందుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్ గాడు చిన్నికుమారి లక్ష్మికి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు ఆమెకు సబ్యత్వం కార్డ్ అందజేసారు సందర్భంగా గంటానూకరాజు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం అని అన్నారు. చంద్రబాబు సారథ్యంలో నడుస్తున్న ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ కుటుంబ సభ్యులందరు శాశ్వత సభ్యత్వాలు వంద రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో వార్డు జన్మభూమి కమిటీ సభ్యులు, గాడు.సన్యాసి నాయుడు కోండ్రు శేఖర్, డివిజన్ పార్టీ ఉపాద్యక్షులు పెంటపల్లి యోగీశ్వరావు, కాసరపు నాగరాజు, కంచెర్ల కామేష్, కొక్కిరి అప్పన్న, గూడుపు రాజు, మట్టా దాసు, కృష్ణా రావు మాస్టర్ , గండిబోయిన పొలిరాజు, అప్పికొండ. నూకరాజు, వి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ అంబేద్కర్ 63వ వర్ధంతి

అచ్యుతాపురం :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 63వ వర్ధంతిని పూడిమడకలో గురువారం ఘనంగా నిర్వహించారు .అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువనాయకులు సంతోష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గర్వించదగ్గ ఆదర్శమూర్తి అంబేద్కర్ అని పేదల బతుకుల్లో వెలుగులు నింపిన మహనీయుడన్నారు .అయితే నేటి పాలకులు దళితులు కోసం చిత్తశద్ధితో పనిచేయడం లేదని అవేదన వ్యక్తం చేశారు. దళిత తేజం కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల పలు హామీలిచ్చి నేటికీ ఏమి చేయలేదని వాపోయారు .ఈ కార్యక్రమంలో ఈరిగల అప్పారావు ,ఆర్ ఆనంద్ ,ఆర్ సత్యం ,ఈ భాగ్యరాజ్ ,ప్రేమ్ కుమార్ ,కె అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో లోన్‌మేళా



లోన్‌మేళాలో పాల్గొన్న అధికారులు, లబ్దిదారులు

చొడవరం : వాణిజ్య, వ్యవసాయ దారులకు రూ.3 లక్షల వరకు రుణాలు అందిస్తున్నట్లు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు జి.ఎం. డి.అన్నపూర్ణ తెలియజేసారు. స్దానిక స్వయం భూ విఘ్నేశ్వర స్వామి దేవస్దానం ఆవరణలో గురువారం డి.సి.సి.బి. లోన్‌మేళా కార్య క్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాల వారికి లక్ష రూపాయిల నుండి దీర్గకాలిక, స్వల్పకాల రుణాలను అతి తక్కువ సమయంలో మంజూరు చేస్తామన్నారు. అలాగే 15 నిమిషాల్లో ఎక్స్‌ప్రెస్ గోల్డులోన్ 81 పైసల వడ్డీతో అందజేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు వ్యక్తిగత రుణాలు, హౌసింగు లోన్, ఇంటి తనఖా రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే మినీ డైరీ, పౌల్ట్రీ ఏర్పాటుకు, ట్రాక్టర్లు టిల్లర్లు కొనుగోలుకు అతితక్కువ సమయంలో రుణాలు ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు దగ్గరలోని తమ బ్రాంచి కార్యాలయాన్ని సంప్రదించాల్సిందిగా తెలియజేసారు. తక్కువ డిపాజిట్టుపై లాకర్ సదుపాయం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డి.జి.ఎం. అశోక్ కుమార్, చోడవరం బ్రాంచి అధికారి రామక్రిష్ణ. ఫీల్డు అధికారి శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### చైనాలో సరికొత్త జన్యు చికిత్స

చైనాలోని ఒక శాస్త్రవేత్త ఇద్దరు గర్భస్థ శిశువులకు జన్యు సవరణ జరిపినట్టు వెలువడిన వార్త ప్రపంచవ్యాప్తంగా సంచలనాన్ని సృష్టించింది. హెచ్ఐవీ సోకకుండా నిరోధించడానికి వీలుగా జన్యు సవరణ జరిపినట్టు ఆయన వెల్లడించారు. హె జియాంకుయి అనే ఈ శాస్త్రవేత్త ఎంతో కాలంగా జన్యు సవరణపై పరిశోధనలు జరుపుతున్న మాట నిజమే అయినప్పటికీ, ఇద్దరు శిశువులపై ఈ ప్రక్రియను ప్రయోగించి చూశారా అనే సందేహం ఇంకా నివృత్తి కాలేదు. అయినప్పటికీ ఈ జన్యుసవరణ మానవులపై చూపే ప్రభావాలు, దుష్ప్రభావాల తీవ్ర మూలంగా ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తల నుంచి తీవ్ర స్పందన వచ్చింది. చైనా ప్రభుత్వం కూడా వెంటనే ఈ పరిశోధనలను నిలిపివేస్తామని ప్రకటించింది. అంతర్జాతీయ ఒత్తిడి మూలంగా శాస్త్రవేత్త జియాంకుయి కూడా మనుషులపై జన్యు సవరణను నిలిపివేస్తున్నట్టు ప్రకటించక తప్పలేదు. ఇటీవలికాలంలో కృత్రిమ మేధ, యంత్ర మానవులు, జన్యుమార్పిడి వంటి అనేక రంగాలలో పరిశోధనలు సాగుతున్నాయి. ఈ పరిశోధనలు మానవాళి జీవన విధానాలను భారీగా మార్చే అవకాశాలు ఉన్నాయి. ఈ కొత్తసాంకేతిక పరిజ్ఞానాన్ని మానవాళి సంక్షేమానికే కాకుండా, వినాశనానికి కూడా ఉపయోగించుకోవచ్చుననేదే ఆందోళనకు కారణం. తాజా జన్యు సవరణను క్రిస్పర్ కాస్9 అనే ప్రక్రియ ద్వారా జరిపినట్టు చైనా శాస్త్రవేత్త చెప్పుకుంటున్నారు. క్రిస్పర్ అనేది జీవ విధానం ద్వారానే డీఎన్ఏను మార్చే ప్రక్రియ. వైరస్ సోకినప్పుడు బ్యాక్టీరియా ఏ విధంగా కాపాడుకుంటుందనే విషయమై పరిశోధన చేస్తున్న జెనిఫర్ డైడ్నా అనే శాస్త్రవేత్త 2012లో దీనిని కనుగొన్నారు. దాడికి గురైన బ్యాక్టీరియా ఒక రకమైన జన్యుపదార్థాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ పదార్థం కాస్9 అనే ప్రొటీన్‌తో కలిసి వైరస్‌ను డీఎన్ఏను విడగొట్టి నిశ్చేతనం చేస్తుంది. ఈ కొత్త విధానాన్ని కనుక్కోవడంతో జన్యు పరిశోధనలో విప్లవాత్మక మార్పు చోటుచేసుకున్నది. శాస్త్రవేత్తలు ఇదే ప్రక్రియను ఉపయోగించి జన్యువును సవరించడం, తొలిగించడం, కొత్త ది ప్రవేశపెట్టడం వంటివి చేస్తున్నారు. కోట్లాది రసాయన మిశ్రమాలతో కూడుకున్న జన్యు సంకేతాలను సులువుగా పరిశీలించి, సూక్ష్మమార్పులు చేయడం సాధారణమైపోయింది. గతంలోనూ ఒకటి రెండు జన్యుసవరణ ప్రక్రియలను శాస్త్రవేత్తలు ఉపయోగిస్తున్నారు. లండన్‌లో ఒక ప్రక్రియ ద్వారా క్యాన్సర్‌ను అరికట్టడం సాధ్యమైంది. ఎయిడ్స్‌కు చికిత్స చేయడంలో కూడా కొంత ముందడుగు పడ్డది. ఇతర వ్యాధుల విషయంలోనూ పరిశోధన సాగుతున్నది. అయితే ఈ క్రిస్పర్ అత్యంత సులభమైన, చౌకైన ప్రక్రియ. దీంతో వృక్ష జంతుజాలంతో సహా అన్ని రకాల పరిశోధనలకు ఈ ప్రక్రి య ఊతం ఇచ్చింది. ప్రపంచవ్యాప్తంగా జీవసాంకేతిక పరిశోధనశాలలు ఈ ప్రయోగాలు సాగిస్తున్నాయి. మానవులకు సంబంధించి అయితే, వంశపారం పర్యంగా వచ్చే జన్యుపరమైన వ్యాధులకు చికిత్స దీని ద్వారా లభిస్తుందనే అభిప్రాయం ఉన్నది. క్యాన్సర్ వంటి వ్యాధులకు కూడా చికిత్స సాధ్యమనే భావిస్తున్నారు. భవిష్యత్తులో జన్యు చికిత్స ప్రాముఖ్యం పెరుగుతుంది కనుక, క్రిస్పర్ ప్రక్రియ పేటెంట్‌పై ఇప్పటికే న్యాయపోరాటం మొదలైంది. ఈ పోరాటంతో సంబంధం లేకుండానే ప్రపంచవ్యాప్తంగా ప్రయోగాలు కూడా సాగుతున్నాయి. జన్యు చికిత్స విజయవంతమై, పేటెంట్ పొందితే కనకవర్షం కురిసినట్టేననే ఆశ కంపెనీలకు ఉన్నది. జన్యు మార్పిడి పరిశోధనలు ఇప్పటికే మొక్కలలో, జంతువులలో సాగుతున్నది. సంతాన సాఫల్యం కోసం వచ్చే జంటల ద్వారా లభించిన పిండాలపై కూడా పరిశోధనలు సాగుతున్నా యి. అయితే ఏ పిండాలనైతే గర్భధారణకు ఉపయోగించకుండా పడేస్తారో వాటిపైనే ప్రయోగా లు సాగుతున్నాయి. కానీ బతికేవారిపై మాత్రం జరుపడం లేదు. భయాందోళనలు, నమ్మకాల కారణంగా శాస్త్ర పురోభివృద్ధిని అడ్డుకోవడం తగదు. అయితే ఈ ప్రయోగాలకు సంబంధించిన భయాందోళనలను కొట్టివేయలేము. తాజా జన్యుసవరణపై దాదాపు నూటా ఇరవై మంది శాస్త్రవేత్తలు కలిసికట్టుగా ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. శాస్త్రవిజ్ఞానం వ్యాపార సంస్థల చేతిలో చిక్కి వెర్రితలలు వేస్తుందనేదే శాస్త్రవేత్తల ఆందోళనకు కారణం. ప్రపంచంలో ఆకలిని తీర్చడానికి మొక్కలపై జన్యు పరిశోధనలను సమర్థించుకుంటున్నారు. కానీ ఆహార సమస్యను సరైన సామాజిక, పరిపాలనా విధానాల ద్వారా పరిష్కరించగలమే తప్ప, శాస్త్ర పరిశోధనల ద్వారా కాదు. వరిలో పంది జన్యువును చేర్చడం వంటి వికృత పోకడలు పెరిగిపోతున్నాయి. కీటకాలను తట్టుకునే శక్తి జన్యుమార్పిడి విత్తనాలకు ఉంటుందనే ప్రచారం సాగుతున్నది.

# జిఐఎస్ ద్వారా మాస్టర్ ప్లాన్‌లు



విజయనగరం:ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించడంలో భాగంగా పట్టణ ప్రణాళిక శాఖ భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 110 పురపాలక సంఘాలకు ఒకేసారి బృహత్ పట్టణ ప్రణాళికను జిఐఎస్ విధానంలో చేయడానికి సంకల్పించడం జరిగిందని విజయనగరం మున్సిపల్ కమిషన్ టి.వేణుగోపాల్ తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే పురపాలక, పట్టణాభివృద్ధి సంస్థ, పట్టణ ప్రణాళికా శాఖ, 67 పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన బృహత్ పట్టణ ప్రణాళికలను వివిధ నైపుణ్యాలు గల సంస్థలకు అప్పగించడం జరిగిందని తెలిపారు. మిగిలిన 43 స్థానిక సంస్థలను వివిధ పట్టణాభివృద్ధి సంస్థల్లో విలీనం చేయడం జరిగిందన్నారు. పట్టణాభివృద్ధి సంస్థలైన గోదావరి, నెల్లూరు, అనంతపురం, హిందూపురం, కర్నూలు, తిరుపతి, మచిలీపట్నం, విశాఖపట్నం మెట్రో రిజిన్ అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థలకు సంబంధించిన బృహత్ పట్టణ ప్రణాళికలను, పురపాలక మరియు పట్టణా భివృద్ధి సంస్థ, పట్టణ ప్రణాళికాశాఖ ద్వారా నైపుణ్యం కలిగిన సంస్థలకు ఇప్పటికే అప్పగించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా అతిముఖ్యంగా విజయనగరం జిల్లాలో (ఐదు పట్టణ స్థానిక సంస్థలు) పెరుగుతున్న జనాభా, అభివృద్ధి, అవసరాలను దృష్టిలోపెట్టుకొని మెరుగైన జీవన ప్రమాణాలను పెంపొందించే విధంగా బౌగోళిక సమాచార వ్యవస్థ (జిఐఎస్) ఉపయోగించి బృహత్ పట్టణ ప్రణాళికలను తయారు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో బృహత్ పట్టణ ప్రణాళిక వివరాలను వెల్లడించారు. 2,44,633 జనాభా కలిగిన విజయనగరం సెలక్షన్ గ్రేడ్‌లో జీవో నెం.345ను 30.6.2006లో ఆమోదదించడం జరిగిందని, దని కాల పరిమితి 2026 అని తెలిపారు. అలాగే 53,971 జనాభా గల పార్వతీపురం 1వ గ్రేడ్ జీవో నెం.373ను 30.4.2005లో ఆమోదించడం జరిగిందని, 2025 కాలపరిమితిగా తెలిపారు. అలాగే 49,500 జనాభా గల సాలూరు 2వ గ్రేడ్‌లో జీవో నెం.536ను 31.7.2008లో ఆమోదించడం జరిగిందని, 2028 కాలపరిమితిగా తెలిపారు. 56,877 జనాభా గల బొబ్బిలి 2వ గ్రేడ్‌లో జీవో నెం.951ను 24.11.2015లో ఆమోదించడం జరిగిందని 2025 కాలపరిమితిగా తెలిపారు. ఈ స్థానిక సంస్థలలో ఉన్న బృహత్ పట్టణ ప్రణాళికలను తగు విధంగా సవరించి ప్రస్తుత ఉన్న జనాభా, రవాణాసౌకర్యాలు, పెరుగుతున్న అవసరాలను, భవిష్యత్తులో (20 సంవత్సరాలు వ్యవధిలో) రాబోవు సమస్యలను అధిగమించడానికి పట్టణ, గ్రామీణ ప్రణాళికా శాఖ భౌగోళిక సమాచార వ్యవస్థ (జిఐఎస్) సాయంతో వివిధ భూ వినియోగాలు (నివాసం, వ్యాపార వినియోగం, పరిశ్రమల వినియోగం, పబ్లిక్, సమెపబ్లిక్, రవాణా వినియోగం, పార్కు్స అండ్ ఓపెన్ స్పేస్ మొదలైనవి), రోడ్ల విస్తరణ, నీటి సదుపాయాలు, మురికి నీటిపారుదల మొదలైన వాటినే కాకుండా పట్టణ స్థానిక సంస్థలు సొంతంగా ఆదాయాన్ని సమకూర్చుకొనేవిధంగా జియో ట్యాగింగ్ పద్ధతి ద్వారా అన్ని బృహత్ పట్టణ ప్రణాళికకు సంబంధించిన అధికార విభాగాల సమాచార సమస్యలను అధిగమించడానికి వీలవుతుందని వివరించారు. భవిష్యత్‌లో ప్రజలు ఈ సాంకేతికతను ఉపయోగించుకొని వారి సమస్యలను సులువుగా అధిగమించేందుకు, ఆహ్లాదకరమైన జీవితాన్ని గడిపేందకు ప్రజలకు అతి చేరువులోకి ఈవిధానం తీసుకువచ్చి ప్రజల కోసం ప్రభుత్వం - ప్రజల వద్దకు ప్రభుత్వం అనే నినాదాన్ని సాకారాన్ని చేయడానికి పురపాలక, పట్టణాభివృద్ధి సంస్థ, అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.

## సమయం

### 'అబ్బా! లేవండి'

ఆ :- తిత్తెదో!... పప్పెదో!
తెలియని నువ్వు - ఎలా ఎలుకుంటాను నిన్ను
ఎం చూసి వరిస్తాను నిన్ను - చెప్పు బావా!
తప్పైతే చంప మీద కొట్టు బావా!
ఎవరో ! ఎత్తుకుపోతారులే నన్ను-
అ : ఎలా మరి - ఎలా మరి
అలా అనకు మరి - మరి
ఎవడే ఎత్తుకుపోయేది; నేనుండగ నిన్ను
అంత వరకు ఆగాలే
ఎగాలి లేకుండా!
చూడాలి ఒక చూపు - నీ చూపు నా పైనే!
ఊపాలి - ఒక ఊపు - నా ఉయ్యాలివి నువ్వే!
ఆ : ఫల్లమెదో... మెట్టెదో!
పుట్టెదో - గట్టెదో!
కొండేదో! - కూనేదో!
వ్యవసాయ క్షేత్రంలో
మట్టిని బురద చేసి
నాట్లు నాటడమెలనో తెలియని నిన్ను.... ॥తిత్తెదో॥
అ :- ఎలా మరి - ఎలా మరి

--------------------

ఆ : ఉద్యోగం లేదు - సద్యోగం లేదు
వ్యాపారం రాదు - వ్యవహారం లేదు
దొంగతనం రాదు - దొరతనం లేదు... ॥తిత్తెదో॥
ఆ : మూహూర్తమున్నదని - తుమ్ములాగవు
దొరగారొస్తారని - ట్రైన్ ఆగదు
బాహు బందింట్లో - బందించుట తప్పు బావా!
అంతవరకు ఆగాలి - ఎగాలి లేకుండా!
అబ్బా!... లే బావా!... ॥తిత్తెదో॥

...కవితా రచన
యల్:సిద్ధు
సెల్ నెం: 6301658060

# వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు



మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం 5వవార్డులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 62వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా 46వవార్డు శ్రీహరిపురం , ఉప్పర కొలనీలో పశ్చిమ నియోజకవర్గ బహుజన సమాజ్‌పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్ల నానాజీ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయపాటి అనిల్, శ్రీనివాసు, జగ్గుం శ్రీను, రాము, రమణ, కనకారావు, సూర్యారావు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# 8న అరబిందో సొసైటీ రాష్ట్ర సదస్సు

విజయనగరం: ప్రముఖ భారతీయ ఆధ్యాత్మిక సంస్థ శ్రీ అరబిందో సొసైటీ రాష్ట్ర సదస్సు డిసెంబర్ 8వ తేదీన విజయనగరంలో జరుగనుందని అరబిందో సొసైటీ విజయనగరం శాఖ ఛైర్మన్ పూసర్ల రామచంద్రరావు అన్నారు. గురువారం ఉదయం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆహ్వానపత్రికలు ఆవిష్కరించి మాట్లాడుతూ డిసెంబర్ 8 మరియు 9వ తేదీలలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల మెసానిక్ టెంపుల్‌లో జరిగే సదస్సులో ముఖ్య అతిథిగా విజయనగరం పార్లమెంటు సభ్యులు పూసపాటి అశోక్‌గజపతిరాజు హాజరుకానున్నారని, సంస్థ ఛైర్మన్ ప్రదీప్ నారంగ్, ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల ఛైర్మన్ పి సి స్వరూప్, కార్యదర్శి పల్లా వెంకటేశ్వరరావులు పాల్గొంటారని, యోగా పై అవగాహన కల్పించడంతో పాటు పుస్తకప్రదర్శన, ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక పుష్పప్రదర్శన ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ భైరవభట్ల విజయాదిత్య, ఎం బాలరాజు, రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ దళాలకు సెల్యూట్: జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్



విజయనగరం భారత సైనిక దళాలు మొక్కవోని ధైర్యంతో దీక్షతో, దేశభక్తి, సాహసాలత త్యాగాలతో చేస్తున్న విధినిర్వహణకు దేశం గర్విస్తున్నాదని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. పాకిస్థాన్, చైనా యుద్ధం, కార్గిల్ పోరాటాలలో , బొంబాయి తాజ్ హొటల్ దురాక్రమణ సమయంలో ప్రకృతి వైపరీత్యాల్లో వారు చేస్తున్న సేవలకు జాతి గర్వంగా వారి చర్తిను చెబుతుందని తెలిపారు. ఎంతోమంది దేశ రక్షణ కోసం వారి ప్రాణాలను అర్పించారని, వారికి అంతా ఋుఉణపడి ఉంటామన్నారు. అలాంటి సాహసోపేత వీర జవాన్లను వందనం సమర్పించుకుంటున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 7వ తేదీన సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని పౌరులు, పారిశ్రామిక, వ్యాపారవేత్తలు సాయుధ నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని తెలిపారు. మీరు అందించే విరాళాలు డైరక్టర్, సైనిక వెల్ఫేర్, విజయవాడ పేరున చెక్కుల రూపంలోగానీ, డ్రాఫ్టుల రూపంలో గాని జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం, కంటోన్మెంట్, విజయనగరం వారికి పంపించాలని కోరారు. యన్.సి.సి వాద్యార్థులు ఈ విరాళాలు సేకరిస్తారని వారికి సహకరించాలని కోరారు. పతాక నిధికి అందించే విరాళాలకు ఆదాయపు పన్ను రాయితీ లభిస్తుందని తెలిపారు.

# పంచాంగం

మాసం : అమావాస్య మ.12.10; జ్యేష్ఠ రా.తె.6.00; ఉ.వ.10.43ల 12.24.

శుక్రవారం 07-12-2018

a **మేషం** : ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. c **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అను కూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరు ద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టు కుంటారు. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సంద ర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. j **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి.



# సువర్ణముఖి నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు

సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతుర్రసముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మం వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకములయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపోయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతములోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులె% వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకె%లాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.నాలుగు దిక్కుల దేవుళ్ళు: గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణామూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ

## సంకీర్తన

గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృఎథ్వీలిం గము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలిం గము, అరుణాచలంలో తేజోలింగము, చిదం బరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వ రూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటా యని చెబుతారు. రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచ ముఖ నాగలింగేశ్వరునిగా దర్శన మిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మ దేవుడు కూడా అర్చించాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రము అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు.

# చిత్రభాను

## నిత్యామీనన్ బాలీవుడ్ ఎంట్రీ..



ప్రతిష్ఠాత్మకంగా రూపొందిన 2.ఓ మూవీ తర్వాత బాలీవుడ్ సూపర్‌స్టార్ అక్షయ్ కుమార్ నటిస్తున్న చిత్రం మిషన్ మంగళ్. మార్స్ అర్బిటర్ మిషన్ కోసం విశేష సేవలందించిన ఐదుగురు మహిళా సైంటిస్టుల కథాంశంతో ఈ చిత్రం రూపొందుతున్నది. విడుదలకు ముందే వివాదాల్లో కూరుకుపోయిన ఈ చిత్రంలో విద్యాబాలన్, సోనాక్షి సిన్హా, తాప్సీ పొన్ను, కృతి కుల్హారి, నిత్యామీనన్ నటిస్తున్నది. అక్షయ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ద్వారా నిత్యామీనన్ బాలీవుడ్‌లోకి ప్రవేశించడం గమనార్హం. ఈ సినిమా గురించి అక్షయ్ కుమార్ మాట్లాడుతూ.. మిషన్ మంగళ్ చిత్ర కథ డిమాండ్ మేరకు హీరో కంటే హీరోయిన్లకే ప్రాధాన్యం ఎక్కువ. ఈ సినిమా కథలో వారే హీరోలు. ఐదుగురు హీరోయిన్ల సినిమాలో నేను హీరోగా నటించడం ఏ మాత్రం సిగ్గు అనిపించడం లేదు. ఈ స్థితిలో కూడా సినిమాలో నా పాత్ర నిడివి ఎంత అని చూసుకోను. సినిమాలో నా పాత్ర ప్రభావం ఎంతా అని చూసుకొంటాను. డేట్స్ అడ్జస్ట్ అయితే నచ్చిన పాత్రలను వదులుకోను. గెస్ట్ రోల్ కాదని మిషన్ మంగళ్‌లో నాది అతిథి పాత్ర కాదు. నామ్ షబానా చిత్రంలో మాదిరిగా చాలా కీలకమైన పాత్ర. నాది ఈ చిత్రంలో పూర్తిస్థాయి పాత్ర. ఆరుగురు హీరోలుగా ట్రీట్ చేయాల్సిందే. స్వాతంత్ర్య దినోత్సవం రోజున విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నాం అని అక్షయ్ అన్నారు. కథ నచ్చడం వల్లే నాతో క్లోజ్ రిలేషన్స్ ఉన్నందున వారు ఈ సినిమాలో నటించడం లేదు. కథ నచ్చడం వల్లే సినిమాను చేయడానికి ఒప్పుకొన్నారు. స్క్రిప్టు పూర్తిగా చదివి, స్క్రీన్ ప్లే నచ్చడంతోనే వారు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. ఆ తర్వాతే నా ప్రతిపాదనను, ఆఫర్‌ను అంగీకరించారు అని అక్షయ్ పేర్కొన్నారు. మల్టీస్టారర్లు రావాల్సిన అవసరం బాలీవుడ్‌లో ఐదారుగురు హీరోలు కలిసి నటించాల్సిన అవసరం ఉంది. గతంలో రాజ్ కుమార్ సమయంలో స్టార్ హీరోలందరూ కలిసి నటించేవారు. అగ్రహీరోలు కలిసి నటించిన జానీ దుష్మణ్, ఖాకీ లాంటి సినిమాలను ప్రేక్షకులు ఆదరించారు. అలాంటి కథలు ఇప్పుడు ఎందుకు రావడం లేదో అర్థం కావడం లేదు అని అక్షయ్ పేర్కొన్నారు.

## కోలుకోవడానికి చాలా టైమ్ పట్టేదేమో!



ఓ నిర్మాత కొడుకుగా చిత్రపరిశ్రమలోకి ప్రవేశించడం సులువే అయినా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడం అంత ఈజీ కాదు. సోషల్ మీడియా పుణ్యమా అని ప్రతీ ఒక్కరు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. అవి వైరల్‌గా మారుతున్నాయి.ఈ పోటీని తట్టుకుని నిలబడాలంటే ఏదైనా కొత్తగా ప్రయత్నించాలి అన్నారు హీరో బెల్లంకొండ శ్రీనివాస్. ఆయన కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం కవచం. శ్రీనివాస్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రం రేపు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హీరో బెల్లంకొండ శ్రీనివాస్ పాత్రికేయులతో ముచ్చటించారు.

**అంతా లవ్‌స్టోరీస్ చేస్తుంటే మీరు మాత్రం వరుసగా యాక్షన్ చిత్రాలు చేస్తున్నారెందుకని?**

-చిన్నతనం నుంచి నాకు యాక్షన్ చిత్రాలంటే చాలా ఇష్టం. మిగతా జోనర్ చిత్రాలతో పోలిస్తే యాక్షన్ చిత్రాలే అత్యధిక స్థాయిలో ఆకట్టుకుంటాయి. యాక్షన్ కథల్లో నటుడిగా విభిన్న కోణాల్ని ప్రదర్శించే అవకాశం వుంటుంది.

**సినిమాలో మీ పాత్ర ఎలా వుంటుంది?**

-సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తాను. ఓ ట్రాప్‌లో ఇరుక్కుని తనపై వచ్చిన ఆరోపణల్ని ఎలా అధిగమించాడు? తన నిజాయితీని ఎలా నిరూపించుకున్నాడు అన్నదే ఈ చిత్ర ప్రధాన ఇతివృత్తం. 24 గంటల్లో జరిగే కథ ఇది. సెకండాఫ్ నుంచి వేగం పెరుగుతూ ఆసక్తికర మలుపులు, ట్విస్టులతో సాగుతుంది. స్క్రీన్‌ప్లే ఆసక్తికరంగా సాగుతుంది. ఎవరు ఎవరికి కవచం అనేది సినిమా చూస్తేనే తెలుస్తుంది.

**తొలి చిత్రం నుంచి ఎక్కువగా స్టార్ హీరోయిన్‌లనే ఎంచుకుంటున్నట్టున్నారు?**

-డ్జెట్‌ని దృష్టిలో పెట్టుకుని కథానాయకల్ని ఎంచుకుంటున్నాం. పెద్ద హీరోయిన్ వుంటే మార్కెట్ కూడా బాగుంటుంది. పైగా పోస్టర్‌లు చూడటానికి కళకళలాడుతుంటాయి. సీనియర్ హీరోయిన్‌లందరితో చేశాను. ఇకపై కొత్త వాళ్లనే ఎంచుకోవాలేమో.

**తొలిసారి పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తుండటం ఎలా వుంది?**

-ఈ సినిమా ఫస్ట్‌లుక్ రాగానే పోలీస్ గెటప్‌లో బాగున్నావ్ అని చాలా మంది అభినందించారు. చిన్నప్పటి నుంచి పోలీస్ స్టోరీలంటే చాలా ఇష్టం. అమితాబ్ బచ్చన్ నటించిన పోలీస్ సినిమాలన్నీ చూశాను. ఆయన పోలీస్ వేషం వేస్తున్నారంటే అందులో హీరో పేరు విజయ్ అని వుండేది. ఆ సెంటిమెంట్ నాకు కలిసొస్తుందని భావించి సినిమాలో నా పాత్ర పేరు కూడా విజయ్ అనే పెట్టాం.

**మీ మార్కెట్‌ని మించి సినిమాల బడ్జెట్ పెరిగిపోతోంది? ఈ సినిమా విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

-గత చిత్రాలతో పోలిస్తే ఈ చిత్రాన్ని చాలా జాగ్రత్తగా చేశాం. శాటిలైట్, హిందీ రైట్స్ అంతా కలిపి దాదాపు 20 కోట్లు వచ్చింది. మరో పది కోట్లు వస్తే సేఫ్ అయినట్లే. సినిమాపై చాలా కాన్ఫిడెంట్‌తో వున్నాను.

**ఇప్పటి వరకు మీరు చేసిన చిత్రాల ఫలితాలు ఎలా వున్నా మీ శ్రమకు తగ్గ గుర్తింపు లభించిందని ఫీలయ్యారా?**

-నాకు ఎలాంటి ఫ్యాన్ బేస్ లేదు. అందుకే నా దగ్గరికి వచ్చే వాళ్లంతా జెన్యూన్‌గా టాక్ చెప్పేస్తుంటారు. నేను నటించిన సాక్ష్యం, జయ జానకి నాయక సినిమాలు కొత్త పంథాలో వున్నాయని, ఇలాంటి కథల విషయంలో చాలా శ్రమిస్తుంటారని నన్ను కలిసిన వాళ్లు చెబుతుంటారు. ఆ పేరును చెడగొట్టుకోకూడదన్నదే నా తపన.

**సాక్ష్యం ఫలితం మిమ్మల్ని తీవ్ర నిరాశకు గురిచేసినట్టుంది?**

-సాక్ష్యంపై భారీ అంచనాలు పెట్టుకున్నాను. కానీ ఆ సినిమా ఫలితం నన్ను తీవ్రంగా నిరుత్సాహపరిచింది. దీని కోసం దాదాపు 200 రోజులు కేటాయించాను. అంతగా శ్రమించిన సినిమా నిరాశపరచడంతో రెండు మూడు రోజులు బయటికి రాలేకపోయాను. వెంటనే కవచం చిత్రీకరణలో పాల్గొనడం వల్ల దాని బారినుంచి బయటపడ్డాను. లేకపోతే నేను కోలుకోవడానికి చాలా టైమ్ పట్టేదేమో.

**మీ సినిమాల విషయంలో మీ నాన్న సహకారం ఎలా వుంటుంది?**

-ఆయనే నా బలం. నా దగ్గరకు వచ్చిన ప్రతి కథ ఆయన వింటారు.విలువైన సలహాలిస్తారు. ఆయనేకాదు నా చుట్టూ వున్న వాళ్ల సలహాలు కూడా తీసుకుంటాను. పది మంది సలహాలు తీసుకున్నప్పుడే మనం ఏం చేయాలో ఏం చేయకూడదో తెలుస్తుంది.

**తదుపరి చిత్రాల గురించి?**

-మరో నాలుగు చిత్రాలు లైన్‌లో వున్నాయి. వాటి వివరాల్ని నా పుట్టిన రోజున వెల్లడిస్తాను.

## రాజ్యాంగ హక్కులు లౌకికవాదాన్ని పరిరక్షించుకుందాం వామపక్షాల పిలుపు

పిఠాపురం : 1992 సం॥ డిశంబర్ 6వ తేదీ నాటికి బాబ్రీ మసీదు కూల్చివేసి 26 సంవత్సరాలు అయిన సందర్భముగా దేశవ్యాప్తంగా వామపక్షాలు రాజ్యాంగ హక్కులు, లౌకిక వాద పరిరక్షణ దినంగా జరపాలని పిలుపునిచ్చాయి. ఈ పిలుపులో భాగంగా గురువారం నండూరి ప్రసాదరావు భవనంలో సిపియం నాయకులు కరణం విశ్వనాథం అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముందుగా డా॥బి.ఆర్. అంబేద్కర్ 62 వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కుంచె అంజిబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు మోడి ప్రభుత్వం కాలరాస్తుందని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని మార్చాలని తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. బిజెపి పార్టీ తన రాజకీయ ప్రయోజనాల కోసం మత ఘర్షణలు సృష్టించి,ముస్లింలు, క్రైస్తవులు, దళజతులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. దేశంలో రాజ్యాంగ



హక్కులు లౌకిక వాదం ప్రజాస్వామ్యం, సమానత్వం కాపాడుకోవడానికి బిజెపిని అన్ని రంగాలలో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యులు కె.సింహాచలం, సిపిఐ నాయకులు సాయిబాబు, మధు, కె.అప్పలరాజు, కె.రామచంద్రరావు, సిపియం నాయకులు కోనేటి రాజు, కుంచె చిన్న, మోరుకుర్తి సూరిబాబు, సిపియంయల్ జిల్లా నాయకులు విప్పర్తి రామన్న, తదితర నాయకులు పాల్గొన్నారు.

## చేతి వృత్తిదారులకు ఆర్థిక ఆసరా ప్రభుత్వ 'ఆదరణ' - చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు

చోడవరం : పేదరికాన్ని జయించేందుకు, చేతి వృత్తిదారులకు ఆర్థిక ఆసరా కల్పించేందుకు ప్రభుత్వం 'ఆదరణ' పథకాన్ని అమలు చేస్తున్నట్లు చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలియజేసారు. స్థానిక మార్కెట్ యార్డు వద్ద ఎం.పి.డి.ఒ. జి.వి.చిట్టిరాజు అధ్యక్షతన గురువారం నిర్వహించిన చేతిపనిముట్లు పంపిణీ కార్యక్రమానికి జిల్లా పరిషత్తు సి.ఈ.ఒ డి.వి.రమణ, ఎమ్మెల్యేలు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఎస్సీ, బిసి కార్పొరేషన్ ద్వారా చోడవరం నియోజకవర్గానికి సంబంధించి 250 పనిముట్లు అందినట్లు సి.ఈ.ఒ తెలియజేసారు. వాటిలో 41 వాషింగు మెషిన్లు, జిగ్‌జాగ్ మెషీన్లు, సైకిళ్లు, ఎలక్ట్రికల్ టూల్ కిట్లు తదితర చేతిపనిముట్లు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ పేదరికాన్ని జయించేందుకు 90 శాతం సబ్సిడితో ప్రభుత్వం ఆదరణ పథకం క్రింద వివిధ రకాల చేతి పనిముట్లు అందిస్తుందని తెలిపారు. గతంలో ఆదరణ-1 అమలయ్యేదని, ప్రస్తుతం ఆదరణ-2 అమలు జరుపుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకం క్రింద అందజేస్తున్న పనిముట్లు అన్నింటికి జియో ట్యాగింగ్ ఏర్పాటు చేసామని, లబ్దిదారులు అందరూ గమనించి, ఈ పథకంలో అందుకున్న పనిముట్లు



సద్వినియోగం చేసుకోవాలన్నారు. అమ్మకం చేయరాదని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈ.డి. రమణ, తహశీల్దారు కె.వి.రవికుమార్, నాలుగు మండలాల ఎం.పి.పిలు, ఎం.పి.డి.ఒ.లు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సంభరాలు

పిఠాపురం: స్థానిక మన్నా జూబ్లీ చర్చి ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ఈ నెల 7,8,9 తేదీల్లో క్రిస్మస్‌సంభరాలు ప్రారంభిస్తున్నట్లు మన్నా జూబ్లీ చర్చ్ అధినేత కార్ల్‌డేవిడ్ కొనామపల్లి పేర్కొన్నారు. స్థానిక మిరియా కళాశాలలో గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొనిమాట్లాడుతూ కోనసీమలోని అన్ని మన్నా బ్రాంచ్‌లు సమైక్యంగా అమలాపురం లోని మరియాం గ్రౌండ్స్‌లో ప్రత్యేకంగా క్రిస్మస్ సంభరాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతీ రోజు సాయంకాలం 3 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పలు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అలాగే అన్ని వయస్సుల వారికి ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగించే విధంగా పిల్లలకు జంపింగ్, బెన్సింగ్, క్యాజల్, రంగుల రాట్నం, ఫైర్ వర్క్స్, చిల్డ్రన్ పార్కు వాటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే 30మంది కొరియా గ్రాఫర్స్‌లతో క్రిస్మస్‌పై ప్రత్యేక కార్యక్రమాలు ప్రదర్శిస్తారన్నారు. కొరియానుండి సుమారు వందమంది నటీ, నటులు క్రీస్తు జనన నాటికి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక గాయకునిగా



విన్సెంట్ హైదరాబాద్ నుండి విచేస్తున్నారన్నారు. శుక్ర, శని, ఆదివారాల్లో జరుగు క్రిస్మస్‌సంభరాలు, క్రీస్తు బోధనతోపాటు క్రిస్మస్ సందేశం ఇవ్వడానికి బిషప్ పి.స్వర్జన్ రాజు, ప్రెసిడెంట్‌మన్నా మినిస్ట్రీస్ , రెవ సామ్యల్ కరుమోజు టివి వర్తమానికులు విశాఖపట్నం, ఎం జ్యోతిరాజు ఏలూరు అద్భుతమైన క్రిస్మస్ సందేశాలను అందిస్తారని కార్ల్‌డేవిడ్ తెలిపారు. ఈ వేడుకల్లో అనేక వేలమందిగా పాల్గొని దైవ దీవెనలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్నస్ట్ తాతపూడి, హెస్తేర్‌జ్యోతి తాతపూడి, నానిబాబు, ఎన్ ఎబినేచర్, పి భీమరాజు, మన్నా జూబ్లీ చర్చ్ సంఘ కాపరులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## గోర్లివానిపాలెంలో టిడిపిసభ్యుత్వ నమోదు

పరవాడ:పరవాడ మండలము గోర్లివానిపాలెం పంచాయితీ బసవతారక్ రామ్ నగర్ కోలనీలో గురువారముటిడిపి సభ్యుత్వనమోదు కార్యక్రమాన్నిచేపట్టారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలపార్టిప్రెసిడెంట్ బొండాసన్నిదేముడు, తాజామాజీసర్పంచ్ గొర్లికనకారావు,తెలుగుయువత అద్యక్షులు గొర్లిగోపి హజరై వాళ్ళుచేతులు మీదగాప్రారంబించారు. అనంతరము అతిథులు మాట్లడుతూ రాష్ట్రాన్నిఅభివృద్ధిపథంవైపు నడిపించే ఘనత తెలుగుదేశంపార్టితోనే సాద్యపడుతుందిని అన్నారు. యువత అందరూ తెలుగుదేశంపార్టి సభ్యుత్వాన్ని స్వికరించాలని ఈసందర్భంగా వాళ్ళుకోరారు. సుమారు వందమందికిపైగా కార్యకర్తలుకు సభ్యుత్వ కార్డులును అందజేసారు. ఈకార్యక్రమంలో బూత్ కన్వీనర్లు చిప్పాడరామారావు,పైలరమణ, కార్యకర్తలు తథితర్లుపోల్గోన్నారు.

## పదుల్లో లబ్ధిదారుల ఎంపిక - వేలల్లో మెసేజ్‌లు

కాకినాడ : అధికార తెలుగు దేశం పార్టీ ప్రజలను వంచిస్తుంది అనడానికి స్థానిక ఆనందభారతి మైదానంలో గురువారం నిర్వహించినా ఆదరణ 2 రుణాల పంపిణీ సభ ఒక ఉదాహరణగా చెప్ప వచ్చు.సభను విజయవంతం చేసి ముఖ్యమంత్రి దృష్టిలో పడటానికి ఇటు నగరంలో తెలుగు తమ్ముళ్ళు అటు నగర పాలక సంస్థ అధికారులు హైడ్రామా ఆడుతున్నారు. వివరాల్లోకి వెళ్ళితే స్థానిక ఆనందభారతి మైదానంలో ఆదరణ2 రుణాల పంపిణీ కార్యక్రమం గురువారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈభను విజయ వంతం చేసుకోవడానికి అమాయకులైన బిసి అభ్యర్థులకు రుణాలు మంజూరైనట్లుగా వేల సంఖ్యలో మెసేజ్‌లు పంపి వారిలో ఆశలు రేకెత్తించారు. దీంతో రుణాలు వస్తాయని ఎంతో ఆశతో సభకు వెళ్ళిన వారికి రుణాలు మంజూరుకాకపోగా అధికారులనుంచి చీదరింపులు ఎదురయ్యాయి. పూర్తి పారదృకతతో ప్రజాపాలన చేస్తున్నామని చెబుతున్న తెలుగుదేశం ప్రభుత్వం ఈవిధంగా బిసిలను వంచించడం భాదాకరమని సదస్సుకు వచ్చిన మిసి మహిళలు వాపోయారుకొంత మంది మహిళలు ఆవేశాన్ని ,ఆవేదనను భరించలేక నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ సత్యవేణిని ప్రశ్నించారు.లబ్ధిదారుల ఎంపిక జాబితాలు దశలు దశలుగా వస్తాయని దాటవేసారు.బాధిత మహిళలు ఎంపిక జాబితాలను సభలో లేకుండాఏవిధంగా కార్యక్రమం నిర్వహిస్తున్నారని నిలదీసారు. దీనికామే రుణాలు కోసం వచ్చిన మహిళా సంఘాలపై ఆగ్రహం వ్యక్తచేసారు.

ఆదరణ1లో కూడా ఈవిధంగానే పిలిచి సాయంత్రం వరకు కూర్చోపెట్టుకొని సభను విజయవంతం చేసుకొని ఎటువంటి రుణాలు మంజూరు చేయకుండా వెనుకకు పంపించారని కొందరు మహిళలు ఆందోళన చేసారు. బిసి కార్పొరేషన్ నుంచి ఎటువంటి రుణాలు తీసుకోకపోయినప్పటికీ కూడా రుణాలు చెల్లించాలని బ్యాంకుల నుంచి నోటీసులు రావడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక గాంధీనగర్ కార్పొరేటర్ బినినామి పేర్లతో బిసి రుణలు కాజేస్తున్నాడని మహిళలు ఆరోపించారు.

## విజయ దేవరకొండ మరో సరికొత్త రికార్డు!

ఇప్పుడు టాలీవుడ్ యూత్ స్టార్ విజయ్ దేవరకొండ మొన్న పెళ్లి చూపులు, నిన్న అర్జున్ రెడ్డి నేడు గీత గోవిందం ఇలా వరుస హిట్లతో దూసుకుపోతున్నాడు. ఇప్పుడు ఈ కుర్ర హీరో మరో రికార్డు కొట్టేసాడు. అది ఏంటి అంటే భారతీయ సెలబ్రిటీ సంపన్నుల జాబితాలో చేరిపోయాడు. ఇక సెలబ్రిటీ జాబితాను ఫోర్బ్స్ కంపెనీ ప్రతి ఏటా విడుదల చేస్తుంది. 2018 గాను తాజాగా సంపన్నుల లిస్ట్ విడుదల చేసింది ఫోర్బ్స్. విజయ్ దేవరకొండ: ఇందులో మన టాలీవుడ్ యూత్ ఐకాన్ విజయ్ దేవరకొండకి 72 వ స్థానం దక్కింది. అతడు సంవత్సరానికి రూ.14 కోట్లు సంపాదిస్తున్నాడు అని ఫోర్బ్స్ తెలిపింది.



# సందేహాస్పద ఓటర్లపై విచారణ పూర్తి

**రెండు రోజుల్లో మిగిలిన 26,822 ఓటర్ల విచారణ పూర్తి**

**సందేహం లేని ఓటర్ల గుర్తింపు .. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**



విశాఖపట్నం: ఓటర్ల జాబితాలో సందేహాస్పదంగా గుర్తించిన 2 లక్షల 767 మంది ఓటర్లలో లక్షా 19,244 ఓటర్లను సందేహం లేని ఓటర్లుగా గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.పి. సిసోడియా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా-2019 పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సందేహాస్పద ఓటర్లలో ఇంకా మిగిలి ఉన్న 26,822 ఓటర్ల విచారణ రానున్న రెండు మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అయితే వీటి విచారణకు సంబంధించి నిషేధిత ప్రాంతాలైన నేవల్ ప్రాంతంలో బిఎల్ఓలను అనుమతించడం లేదని ఈ విషయమై ఉన్నతాధికారులతో మాట్లాడాలన్నారు. ఓటర్ల నమోదు విషయంలో వస్తున్న వివిధ తప్పిదాలను కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సిసోడియా మాట్లాడుతూ సందేహాస్పద ఓటర్ల డాటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఈ నెల 16కల్లా వీటిని పూర్తి చేసి, సందేహాస్పద ఓటర్ల గుర్తింపు చేపట్టాలన్నారు. 16వ తేదీలోపు అప్‌డేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ జి. సృజన, జాయింట్ కలెక్టర్-2 డా. ఎ. శిరి, జిల్లా రెవెన్యూ అధికారి సి. చంద్రశేఖర రెడ్డి, ఇఆర్ఓ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు

# మార్గశిర మాసోత్సవాలకు సర్వం సిద్ధం

**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు**

**విఐపి దర్శనాలు ఉదయం 7 నుండి 9 వరకు, సాయంత్రం 3 నుండి 5 వరకు**

**దేవస్థానం ఇఓ జ్యోతి మాధవి**

విశాఖపట్నం: ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాల్సిందిగా ఈఓ జ్యోతి మాధవి కోరారు. గురువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులతో ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సారి మార్గశిర మాసోత్సవాలకు సుమారు 9 లక్షల మంది పైగా భక్తులు రావచ్చని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ నెల 8వ తేదీ నండి వచ్చే నెల 5వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరగనున్నట్లు ఆమె పేర్కొన్నారు. క్యూలైన్ల ఏర్పాట్లు, పోలీసులు దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చూస్తున్నారు. ప్రత్యేక దర్శనానికి వివిధ రుసుములతో కూడిన టికెట్లు కౌంటర్‌ల వద్ద లభించునని ఆమె తెలిపారు. జివిఎంసి సిఎంఓ డాక్టర్ హేమంత్ మాట్లాడుతూ పారిశుధ్ద్య సిబ్బంది మూడు షిఫ్టులలో తగిన విధంగా పని చేస్తారన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా తాగునీటిని అందించేందుకు పైపు లైన్లు ద్వారా ఏర్పాటు చేయుడమౌతున్నదన్నారు. ఉత్సవాలను ప్లాస్టిక్ రహితంగా నిర్వహించేందుకు ప్లాస్టిక్ కవర్లను, ప్లాస్టిక్ గ్లాసులను నిషేధించడం జరిగిందన్నారు. మరుగు సౌకర్యానికి మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరుగు సౌకర్యం ఉండే చోట ప్రత్యేక మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నారు.



# కాజీపేటలో రూ.3.59 కోట్లు పట్టివేత

సుబేదారి (వరంగల్ అర్బన్): పోలింగ్‌కు కొన్ని గంటలే గడువు ఉన్న నేపథ్యంలో కట్టల పాములు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. తాజాగా వరంగల్‌లోని కాజీపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి భారీ ఎత్తున నగదు పట్టుబడింది. ఓటర్లకు పంచేందుకు సిద్ధంగా ఉన్న రూ.3.59 కోట్ల నగదును వరంగల్ కమిషనరేట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వర్ధన్నపేట మహాకూటమికి చెందిన అభ్యర్థి పి.దేవయ్యకు సంబంధించిన ఈ మొత్తాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇందుకు సంబంధించి హైదరాబాద్‌కు చెందిన ప్రావిన్స్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ వి.రవీందర్ మీడియాకు వెల్లడించారు.

కాజీపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ప్రావిన్స్‌రెడ్డి అనుమానాస్పదంగా కనిపించడంతో అతడిని విచారించారు.

అతడి వద్ద ఉన్న ఓ కవర్‌తో పాటు, రూ.2లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. అతడిని విచారించగా.. ఓటర్లకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన రూ.3,59,19,250 మొత్తాన్ని కాంగ్రెస్ నాయకుడు అమృతరావు ఇంటికి ఎదురుగా ఉన్న ఓ ఇంట్లో ఉంచినట్లు పోలీసులు గుర్తించారు.

డబ్బును సులువుగా పంపిణీ చేసేందుకు వీలుగా రూ.2లక్షలు చొప్పున ఒక కవర్‌లో ప్యాక్ చేసే దానిపై అందాల్సిన కార్యకర్త, గ్రామం పేర్లు రాశారని రవీందర్ తెలిపారు. డబ్బుతో పాటు ఇటీవల బహిరంగ సభ కోసం ఆన్‌లైన్‌లో కూటమి అభ్యర్థి దేవయ్య చేసుకున్న దరఖాస్తును పోలీసులు గుర్తించారు. సొత్తును గుర్తించడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులను కమిషనర్ అభినందించారు.

# గీతంతో బంధానికి హెచ్‌సిఎల్ ఆసక్తి



**'వర్సిటీతో సంస్థ ఉపాధ్యక్షురాలు సమావేశం**

సాగర్‌నగర్: ప్రముఖ ఐటి రంగ సంస్థ హిందుస్థాన్ కంప్యూటర్స్ లిమిటిడ్ (హెచ్.సి.ఎల్) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో అనుబంధానికి ఆసక్తి కనబరిచింది.ఇటీవలే రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రాంగణం ఏర్పాటు చేసిన హెచ్‌సిఎల్ సంస్థ నైపుణ్యం గల యువత కోసం జరుపుతున్న అన్వేషణలో భాగంగా డిసెంబర్ 5,6 తేదీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సదర్శించింది. హెచ్‌సిఎల్ సంస్థ ఉపాధ్యక్షురాలు శివశంకర్, సెంటర్ హెడ్ సుబ్రహ్మణ్యం, రిక్రూట్‌మెంట్ విభాగం డిప్యూటీ మేనేజర్ షేక్ మహ్మద్ అలీషా గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్‌తో సమావేశం అయ్యారు.అనంతరం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాద రావు, ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజులను కలిసిన హెచ్‌సిఎల్ బృందం వివిధ అంశాలపై చర్చించింది.

హెచ్‌సిఎల్ సంస్థ ఉపాధ్యక్షురాలు శివశంకర్ మాట్లాడుతూ త్వరలో అమరావతిలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించనున్న తమ సంస్థ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించనున్నదని తెలిపారు.అతిపెద్ద ఆర్ అండ్ డి సెంటర్‌గా అమరావతి ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలన్నది తమ లక్ష్యం అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇతర దేశాలకు వెళ్ళి ఐటి రంగంలో రాణిస్తున్న వారిని తిరిగి వెనకకు రప్పించడానికి తాము ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. స్థానికంగా ఉండే యువతకు ఎక్కువగా తమ సంస్థలో అవకాశాలు కల్పిస్తామని దీనికి గాను గీతం వంటి సంస్థతో దీర్ఘకాలిక అనుబంధానికి ఆసక్తితో ఉన్నామన్నారు. ఇతర దేశాలలో ఐటి రంగంలో పనిచేస్తున్న ఎందరో గీతం పూర్వ విద్యార్థులు విజయవాడలోని హెచ్‌సిఎల్ కేంద్రంతో కలిసి పనిచేయడానికి ఉత్సాహం చూపుతున్నారని ఆమె తెలిపారు. వివిధ రాష్ట్రాలలో హెచ్‌సిఎల్ కార్యకలాపాలను ఆమె వివరించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాద రావు మాట్లాడుతూ ఇప్పటికే తాము డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, లారస్ ల్యాబ్ వంటి పరిశ్రమలతో కలిసి పని చేస్తున్నామని హెచ్‌సిఎల్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.గీతం విశాఖ ప్రాంగణంలో ఇంజనీరింగ్‌తో పాటు అంతర్జాతీయ వాణిజ్యం, లాజిస్టిక్స్, ఎనలిటిక్స్ వంటి కోర్సుల పట్ల హెచ్‌సిఎల్ సంస్థ ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా హెచ్‌సిఎల్ నిపుణుల బృందం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలను, సధుపాయాలను సందర్శించింది. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణ లక్ష్మి, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నాళ్లూ పవన్ నిద్రపోయారా?

విజయవాడ : భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ 62వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై విమర్శలు గుప్పించారు. టీడీపీ పాలనలో దళితులకు అన్యాయం జరుగుతూనే ఉందని అన్నారు. ముడుపులు, కమీషన్ల కోసం కక్కుర్తి పడి అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టును పక్కన పెట్టేశారని మండిపడ్డారు. ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల దుర్వినియోగం జరుగుతోందని ఆరోపించారు.

***నాలుగేళ్లు నిద్రపోయావా పవన్..!***

దళితులపై దాడుల్లో చంద్రబాబు ప్రభుత్వం ముందుందని సురేష్ వ్యాఖ్యానించారు. టీడీపీ అవినీతి పాలన పవన్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నాలుగున్నరేళ్లు పవన్ నిద్రలో ఉన్నట్టున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న వైఎస్సార్‌సీపీపై పవన్ విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. ఇక ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తీరు సరిగా లేదన్నారు. ఇన్నాళ్లు మౌనం వహించిన వెంకయ్య ఫిరాయింపుదారులపై ఇప్పుడు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబుతో ఉన్న ఫిరాయింపుదారులను ఓడించండి అని వెంకయ్య చెప్పగలరా అని ప్రశ్నించారు. ఏపీ ప్రజల సొమ్మును తెలంగాణ ఎన్నికల్లో ఖర్చుపెడుతున్నారని సురేష్ మండిపడ్డారు. చంద్రబాబుకు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. సబ్‌ప్లాన్ నిధులెంత, మీరు ఖర్చు చేసిందెంత అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ జూపూడి డబ్బులు పంచుతూ హైదరాబాద్‌లో పట్టుబడిన విషయాన్ని గుర్తు చేశారు.

# ఒకప్పటి రాజకీయం వేరు.. ఇప్పటి రాజకీయం వేరు:

**తమ్మారెడ్డి భరధ్వాజ ఆందోళన**

హైదరాబాద్: పార్టీలతోపాటు వ్యవస్థలోనూ మార్పులు రావాలని సినీ నిర్మాత, దర్శకుడు, విశ్లేషకుడు తమ్మారెడ్డి భరధ్వాజ అభిప్రాయ పడ్డారు.

ఒకప్పటి రాజకీయం వేరు.. ఇప్పటి రాజకీయం వేరని, యువతరమేకాదు.. మొత్తం వ్యవస్థలోనే మార్పు రావాలని అన్నారు. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే యువత రాజకీయాలను యావగించుకోడానికి కారణం నేతలు, ప్రభుత్వాలేనని అన్నారు. ఓటేయకపోతే దేశభక్తి లేదనే చైతన్యం కలిగేలా పరిస్థితి మారాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తమ్మారెడ్డి ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల వాతావరణం బాగోలేదని అన్నారు. ఎన్నికలు వచ్చేసరికి నేతలు సాధ్యం కాని హామీలు గుప్పిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అభ్యర్థులు ఎన్నికల్లో ఈ విధంగా హామీలు ఇవ్వడం సరికాదన్నారు. ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన అభ్యర్థి అది చేస్తా.. ఇది చేస్తానని హామీలు ఇస్తూ.. మొత్తం వ్యవస్థనే భ్రష్టు పట్టిస్తున్నారని తమ్మారెడ్డి విమర్శించారు.

# వైసీపీ పెద్ద డ్రామా కంపెనీ

**నారా లోకేశ్ విమర్శలు**



పశ్చిమగోదావరి: వైసీపీపై మరోసారి మంత్రి నారా లోకేశ్ విమర్శలు గుప్పించారు. వైసీపీ పెద్ద డ్రామా కంపెనీ అని ధ్వజమెత్తారు. ఏపీలో మోదీకి ఇద్దరు పుత్రులు ఉన్నారని చెప్పారు. వారిలో ఒకరు జగన్, మరొకరు పవన్ అని తెలిపారు. రాష్ట్రాన్ని చంద్రబాబు అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని వెల్లడించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలేవీ మోదీ అమలు చేయలేదని వివరించారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని మోదీ మోసం చేశారని మండిపడ్డారు.

# ఆదరణ-2లో చేతిపనిముట్లు పంపిణీ

చోడవరం: స్థానిక మండలంలో అన్నవరం మార్కెటుయార్డులో స్థానిక ఎమ్ ఎల్ యే రాజు ఆదరణ -2 లో భాగంగా చేతి పనిముట్ల దారులకు షెడ్యూలు కులాలకు చెందినవారకు సైకిళ్లను పంపిణీచేశారు మరియు రజకులకు ఇస్త్రీపెట్టెలను పంపిణీచేశారు కూరగాయల వ్యాపారస్తులకు కూరగాయలను కొంతస్వల్ప మొత్తాలలో ద్రవ్యాన్ని అందజేయడంతో సంతసించారు ఈకార్యక్రమంలో జెడ్ పి సి ఈ ఓ మరియు మండల ఎమ్ డి ఓ చిట్టిరాజు చోడవరం ఎమ్ పి పి మరియు ఎమ్ పి టీ సీ మరియు రావికమతం ఎమ్ పి పి మరియు జెడ్ పి టీ సీ మరియు స్థానిక సీనియర్ కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు



స్థానిక మద్దిలపాలెం వైఎస్ఆర్ పార్టీ ఆఫీసులో జరిగిన అంబేద్కర్ 62వ వర్ధంతిలో పాల్గొన్న మళ్ల విజయప్రసాద్, తైనాల విజయకుమార్, గొల్లబాబూ రావు, డా. పైడి వెంకట రమణ మూర్తి, వంశీకృష్ణ శ్రీనివాస్, కె.కె. రాజు, గరికిన గౌరి తదితరులు

# పాక్ లెగ్ స్పిన్నర్ రికార్డు

అబుదాబి: పాకిస్థాన్ లెగ్ స్పిన్నర్ యాసిర్ షా గురువారం ప్రపంచ రికార్డు సృష్టించాడు. అత్యంత వేగంగా 200 టెస్టు వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా రికార్డులకెక్కాడు. ఫలితంగా 82 ఏళ్లపాటు పదిలంగా ఉన్న రికార్డు బద్దలైంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో యాసిర్ ఈ ఘనత సాధించాడు. యాసిర్‌కు ఇది 33వ టెస్టు కావడం గమనార్హం.


LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750







Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com